

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575



www.rajamudranews.com

అక్షర **రాజముద్ర**

ప్రతి అక్షరం - ప్రజల కోసం | తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAMUDHRA | RNI No: TELTEL/2024/86684

| మేడ్చల్-మల్కాజ్ గిరి | మంగళవారం | 29-09-2026 | సంపుటి: 3 | సంచిక: 236 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | TUESDAY | 29-09-2026 | VOLUME : 3 | ISSUE : 236 | PAGES: 8 | COST: 2/- |



## విలేకరులు కావలెను

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575


# దానం తర్వాత ఎవరు?



- కడియం శ్రీహరి సహా మిగిలిన ఎమ్మెల్యేల కేసులపై పెరిగిన ఉత్కంఠ
- దానం అనర్హతను సమర్థించిన సుప్రీంకోర్టు
- 'ఫిక్స్‌డ్ డిపాజిట్.. షేర్ మార్కెట్' అంటూ ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్య
- మిగిలిన కేసుల్లోనూ అదే జరుగుతుందా అనే రాజకీయ చర్చ
- 8–9 ఉప ఎన్నికలంటూ ప్రచారం.. ఇప్పటికైతే ఊహాగానమే

**హైదరాబాద్, సెప్టెంబర్ 28:**

ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా దానం నాగేందర్‌పై అనర్హత వేటును సుప్రీంకోర్టు సమర్థించడంతో తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అందరి దృష్టి మిగిలిన పార్టీ ఫిరాయింపు కేసులపై పడింది. ముఖ్యంగా కడియం శ్రీహరి విషయంలో ఏం జరగబోతోంది? ఇతర ఎమ్మెల్యేలపై దాఖలైన కేసులు ఎటువైపు వెళ్తాయి? మరిన్ని అసెంబ్లీ స్థానాలు ఖాళీ అవుతాయా? ఉప ఎన్నికలు వస్తాయా? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. అయితే దానం కేసులో

మిగతా 2వ పేజీలో..

## ఖైరతాబాద్ ఉప ఎన్నికకు లైన్ క్లియర్

- దానం నాగేందర్ అనర్హతను ఖరారు చేసిన సుప్రీంకోర్టు
- 2024 ఏప్రిల్ 23 నుంచే అనర్హత అమల్లోకి
- అసెంబ్లీ స్థానం ఖాళీగా ప్రకటిస్తూ అధికారిక గెజిట్
- తదుపరి ప్రక్రియపై ఎన్నికల సంఘం నిర్ణయం

2





## సిరిసిల్లకు సీఎం వరాలు..

- రూ.345.78 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- భారీ బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగం
- నేతన్నలకు 'నేతన్న బజార్'.. మహిళా శక్తి భవనం ప్రారంభం
- రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు
- రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.99.40 కోట్లు
- కొత్త ఆర్‌డీఓ, తహసీల్దార్, పోలీస్ కార్యాలయాలకు శంకుస్థాపనలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 28:**

ముఖ్యమంత్రి హోదాలో ఎన్. రేవంత్‌రెడ్డి తొలిసారిగా ఈ నెల 30న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పర్యటించనున్నారు. గతంలో ప్రతిపక్ష నేతగా మూడుసార్లు సిరిసిల్లలో పర్యటించిన ఆయన.. ఇప్పుడు ముఖ్యమంత్రిగా జిల్లా అభివృద్ధికి రూ.345.78 కోట్ల విలువైన పలు కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. సిరిసిల్ల రగుడు బైపాస్ సమీపంలో నిర్వహించే భారీ బహిరంగ సభలో సీఎం పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. నేతన్నల సంక్షేమం, మహిళా సాధికారత, విద్య, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వం

మిగతా 2వ పేజీలో..

## ఉత్తర, దక్షిణ భారత రాజకీయ శైలి వేరు

- తెలంగాణలో విద్యార్థి సంఘాలు తక్కువ
- నేను ఏపార్టీలో వున్నా రాష్ట్రంకోసమే పనిచేస్తా
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2



## ఈషాసింగ్‌కు సీఎం అభినందనలు

2



## సుప్రీంకోర్టుకు ముగ్గురు కొత్త న్యాయమూర్తులు

- తెలంగాణ హైకోర్టు సీజే జస్టిస్ అపరేష్‌కుమార్ సింగ్‌కు అవకాశం
- సునీతా అగర్వాల్, దేవేంద్రకుమార్ ఉపాధ్యాయ పేర్లకూ సిఫార్సు
- కేంద్రానికి ప్రతిపాదనలు పంపనున్న సుప్రీంకోర్టు కొలీజియం
- రాష్ట్రపతి ఆమోదం తర్వాత నియామక ఉత్తర్వులు

4



## కూలీల ఆటోను ఢీకొట్టిన లారీ.. ఆరుగురు మృతి

- మంచిర్యాల జిల్లా నస్పూర్ గేటు వద్ద ఘోర ప్రమాదం
- అక్కడికక్కడే ఇద్దరు మహిళల దుర్మరణం
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో నలుగురు మృతి
- పని కోసం వెళ్తుండగా కూలీల ఆటోను ఢీకొట్టిన లారీ

4



## భూసమస్య పరిష్కారానికి రీసర్వే ఏకైక మార్గం

- ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాల్లో తొలి దశ సర్వే
- నక్షాలు లేని మరో 413 గ్రామాల్లోనూ సమగ్ర భూసర్వే
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

**వనపర్తి / హైదరాబాద్, సెప్టెంబర్ 28:**

రాష్ట్రంలో భూసమస్యల శాశ్వత పరిష్కారానికి భూసర్వే ఏకైక పరిష్కారమార్గమని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మార్గనిర్దేశం ప్రకారం భూ సమస్యలకు సంబంధించి దీర్ఘకాలిక సమస్యల్లో కొన్నింటిని ఇప్పటికే పరిష్కరించామని త్వరలో మరికొన్నింటికి

మిగతా 3వ పేజీలో..

## నిరసనలకు అడ్డాగా సచివాలయం



- ఈ పరిస్థితి రావడం సిగ్గుచేటు: హరీష్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబర్ 28 :**

పరిపాలనకు కేంద్రంగా ఉండాల్సిన సచివాలయం కాంగ్రెస్ పాలనలో నిరసనలకు అడ్డాగా మారడం సిగ్గుచేటు అని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీష్‌రావు ఒక ప్రకటనలో విమర్శించారు. రిటైర్డ్ ఉద్యోగులు, కాంట్రాక్టర్లు సచివాలయం వేదికగా ఆందోళనకు దిగాల్సిన దుస్థితి రావడం సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తలదించుకోవాల్సిన విషయం అని అన్నారు. ఏళ్లతరబడి బిల్లులు పెండింగ్‌లో పెట్టి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోకుండా ఇంకెంత కాలం

మిగతా 3వ పేజీలో..

## నవంబర్ నుంచి 'రాజీవ్ యువ వికాసం'



- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- రూ.60 కోట్లతో 50 వేల మందికి కాటమయ్య రక్షణ కవచాలు
- రూ.450 కోట్లతో 1.30 లక్షల మందికి స్కాలర్‌షిప్‌ల జమ
- ఓవర్సీస్ స్కాలర్‌షిప్ దరఖాస్తుల గడువు అక్టోబరు 15 వరకు

**హైదరాబాద్, సెప్టెంబర్ 28 :**

రాష్ట్రంలోని బీసీ నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉన్నతి కల్పించే లక్ష్యంతో రూపొందించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని నవంబర్ నుంచి ప్రారంభించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజాభవన్‌లో బీసీ

మిగతా 2వ పేజీలో..

## హైదరాబాద్‌లో 'బిల్ట్రస్ట్' జీసీసీ ఏర్పాటు

- రూ.450 కోట్ల పెట్టుబడి. వేయిమందికి ఉద్యోగాలు
- లాంఛనంగా ప్రారంభించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల

**హైదరాబాద్, సెప్టెంబర్ 28 :**

జాతీయ, అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ) ఏర్పాటుకు హైదరాబాద్‌ను తమ గమ్యస్థానంగా

మిగతా 3వ పేజీలో..






## రాహుల్ హెచ్చరికలు నిజమని తేలాయి

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి
- టీపీసీసీ ఆధ్వర్యంలో సీఈవో కార్యాలయం ముందు నిరసన
- ప్రధాన ఎన్నికల అధికారికి భట్టి వినతిపత్రం సమర్పణ

2

## ఓటు చోరీకి తెరపడితే బీజేపీ పాలనకూ తెరపడ్డట్టే

3

- ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటాన్ని నడిపిస్తున్న రాహుల్
- నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్





## ఖైరతాబాద్ ఉప ఎన్నికకు లైన్ క్లియర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 28:**

ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉప ఎన్నికకు మార్గం సుగమమైంది. బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచిన దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడటంతో ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయినట్లు తెలంగాణ శాసనసభ సచివాలయం అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. 2024 ఏప్రిల్ 23 నుంచే ఆయన అనర్హత అమల్లోకి వచ్చినట్లు, అదే తేదీ నుంచి ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయినట్లు అందులో పేర్కొంది.

2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ తరఫున దానం నాగేందర్ విజయం సాధించారు. అనంతరం కాంగ్రెస్‌లో చేరిన ఆయన 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభ బరిలో నిలవడాన్ని పరిగణనలోకి తీసుకున్న తెలంగాణ హైకోర్టు.. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ కింద ఆయనను అనర్హుడిగా ప్రకటించింది. కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన 2024 ఏప్రిల్ 23 నుంచే అనర్హత వర్తిస్తుందని సెప్టెంబర్ 18న తీర్పు ఇచ్చింది.

సుప్రీంలోనూ దానంకు ఎదురుదెబ్బ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే హైకోర్టు నిర్ణయంలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొంటూ సుప్రీంకోర్టు సెప్టెంబర్ 24న ఆయన పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో దానం అనర్హత ఖరారైంది.

గెజిట్‌తో అధికారికంగా ఖాళీ కోర్టు తీర్పుల నేపథ్యంలో శాసనసభ కార్యదర్శి రెండ్ల తిరుపతి సెప్టెంబర్ 26న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. దానం నాగేందర్ 2024 ఏప్రిల్ 23 నుంచి ఎమ్మెల్యేగా అనర్హుడయ్యారని, అదే తేదీ నుంచి ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా పరిగణిస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు తదుపరి ప్రక్రియ ఎన్నికల సంఘం పరిధిలోకి వెళ్లనుంది. ఖైరతాబాద్ ఉప ఎన్నికకు సంబంధించిన షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించాల్సి ఉంది. రాష్ట్ర రాజధాని నడిబొడ్డున ఉన్న కీలక నియోజకవర్గం కావడంతో ఉప ఎన్నిక ప్రకటన వెలువడితే ప్రధాన పార్టీల మధ్య రాజకీయ పోరు మరింత వేడెక్కనుంది.

## ఈషాసింగ్‌కు సీఎం అభినందనలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 28 :**



జపాన్‌లో జరుగుతున్న 2026 ఆసియా క్రీడల్లో మహిళల 25 మీటర్ల పిస్టల్ వ్యక్తిగత విభాగంలో భారత స్టార్ షూటర్, తెలంగాణ ముద్దుబిడ్డ హైదరాబాద్ నగరానికి చెందిన ఈషా సింగ్ వెండి పతకం సాధించడం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఐదుసార్లు షూటఆఫ్స్‌లో ఒత్తిడిని ధైర్యంగా ఎదుర్కొని స్వల్ప తేడాతో బంగారు పతకాన్ని కోల్పోయినా ఆమె ప్రదర్శన అద్భుతమని ప్రశంసించారు. ఈషా సింగ్ పోరాట స్ఫూర్తి క్రీడాలోకానికి ఆదర్శనీయమని అన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ వేదికలపై మరెన్నో గొప్ప విజయాలు అందుకుని దేశ ప్రతిష్ఠను, తెలంగాణ కీర్తిని చాటాలని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.



## నవంబర్ నుంచి 'రాజీవ్ యువ వికాసం'

**మొదటిపేజీ తరువాయి**

సంక్షేమ శాఖపై సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఈ పథకానికి స్వీకరించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ల సమక్షంలో పారదర్శకంగా పరిశీలించి లబ్దిదారులను ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంజేపీ (మహాత్మా జ్యోతిబా పూలే) గురుకులాల్లో ఉన్న పెండింగ్ బిల్లులను త్వరలోనే క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారు. గురుకుల విద్యాలయాలకు సొంత భవనాలు మంజూరు చేయాలని సమావేశంలో పాల్గొన్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేయగా ఆ అంశాన్ని పరిశీలిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ఏడాది ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద మొదటి, రెండవ విడతలుగా 180 మంది విద్యార్థులకు రూ.18 కోట్ల 40 లక్షలను విడుదల చేశామని చెప్పారు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువును అక్టోబర్ 15 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి కూడా త్వరలోనే నిధులు విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. రాష్ట్రంలో బీసీ సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోందని స్పష్టం చేశారు. సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రీమెట్రిక్, పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్ నిధులను నేరుగా విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లోకే(డీబీటీ పద్ధతి ద్వారా) జమ చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఈ నూతన విధానం ద్వారా ఇప్పటివరకు 1,30,000 మంది విద్యార్థులకు రూ.450 కోట్లను వారి ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. అలాగే హాస్టల్ విద్యార్థుల డైట్, కాస్మెటిక్ చార్జీలను సైతం ఏ నెలకు ఆ నెల ఖచ్చితంగా విద్యార్థుల ఖాతాల్లోనే జమ చేయాలని అధికారులను ఆదేశించారు.

**రూ.60 కోట్లతో కాటమయ్య రక్షణ కవచాలు**

గీత కార్మికుల సంక్షేమానికి ఉద్దేశించిన కాటమయ్య రక్షణ కవచాలు పథకం కింద ఇప్పటివరకు 50 వేల మందికి కిట్స్ మంజూరు కాగా ఇప్పటికే 40 వేల కిట్లను అందించినట్లు భట్టి విక్రమార్క వివరించారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న మరో పదివేల మందికి కూడా శిక్షణ పూర్తయ్యాక ఈ కిట్లు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ పథకం కోసం మొత్తం రూ.60 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బా□ మాయాదేవి, ఎంజేపీ సెక్రటరీ సైదులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, అలోక్ కుమార్, పద్మ, ఇందిరా, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దానం తర్వాత ఎవరు?

**మొదటిపేజీ తరువాయి**

వచ్చిన తీర్పే మిగిలిన వారందరికీ యథాతథంగా వర్తిస్తుందని ఇప్పుడే నిర్ధారించలేం. ఒక్కో కేసులోని పరిస్థితులు, ఆధారాలు, ఎమ్మెల్యేల చర్యలు, స్పీకర్ ఇచ్చిన నిర్ణయాలను న్యాయస్థానాలు విడివిడిగా పరిశీలించాల్సి ఉంటుంది.

**దానం కేసులో కీలక మలుపు**

2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్ విజయం సాధించారు. అనంతరం కాంగ్రెస్‌లో చేరిన ఆయన, ఎమ్మెల్యేగా కొనసాగుతూనే 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు, స్పీకర్ నిర్ణయాన్ని పక్కనపెట్టి దానంపై అనర్హత వేటు వేసింది. 2024 ఏప్రిల్ 23 నుంచి ఆయన అనర్హుడని పేర్కొంటూ ఖైరతాబాద్ స్థానాన్ని ఖాళీగా ప్రకటించింది. దీనిని సవాల్ చేస్తూ దానం సుప్రీంకోర్టును ఆశ్రయించగా అక్కడా ఉపశమనం దక్కలేదు. హైకోర్టు తీర్పులో జోక్యం



చేసుకోవాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

విచారణ సందర్భంగా జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీశాయి. ఎమ్మెల్యే పదవిని 'ఫిక్స్‌డ్ డిపాజిట్'తో, ఎంపీగా పోటీ చేయడాన్ని 'షేర్ మార్కెట్'తో పోలుస్తూ వ్యాఖ్యానించారు. 'ఆయా రామ్.. గయా రామ్.. ఫిర్ ఆయా రామ్' అంటూ కూడా వ్యాఖ్య చేశారు. దానం తిరిగి బీఆర్ఎస్‌లోకి వస్తే సభ్యత్వం కొనసాగుతుందన్న వాదనను ధర్మాసనం అంగీకరించలేదు.

**కడియంపై ఇప్పుడు ఫోకస్**

దానం వ్యవహారం తేలడంతో కడియం శ్రీహరి సహా పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇతర ఎమ్మెల్యేల పరిస్థితిపై ఉత్కంఠ నెలకొంది. దానం, కడియం శ్రీహరిపై దాఖలైన అనర్హత పిటిషన్లను ఆధారాలు లేవన్న కారణంతో స్పీకర్ గతంలో తిరస్కరించారు. ఇతర పలువురు ఎమ్మెల్యేల విషయంలోనూ అనర్హత పిటిషన్లను కొట్టివేశారు. దానం విషయంలో మాత్రం హైకోర్టు స్పీకర్ నిర్ణయాన్ని పక్కనపెట్టగా, ఆ తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. దీంతో మిగిలిన కేసుల్లో న్యాయస్థానాలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటాయన్నది కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో 8-9 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు వస్తాయన్న ప్రచారం కూడా జరుగుతోంది. అయితే వాటిని ఖాయంగా చెప్పడానికి ప్రస్తుతం న్యాయపరమైన ఆధారం లేదు. దానం కేసులో ఆయన కాంగ్రెస్ తరఫున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన అంశం కీలకంగా నిలిచింది. మిగిలిన ఎమ్మెల్యేలపై ఉన్న ఆరోపణలు, అందుబాటులో ఉన్న ఆధారాలు, స్పీకర్ నిర్ణయాలు వేర్వేరుగా ఉండటంతో ఆయా కేసుల ఫలితాలు న్యాయ ప్రక్రియపైనే ఆధారపడి ఉంటాయి. బీఆర్ఎస్ నేతలు మాత్రం మిగిలిన ఎమ్మెల్యేలపైనా అనర్హత వేటు పడుతుందని చెబుతున్నారు. అది ప్రస్తుతానికి ఆ పార్టీ వాదనే తప్ప న్యాయస్థానాల నిర్ణయం కాదు. దానం తీర్పుతో తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం మరోసారి ప్రధాన రాజకీయ, న్యాయ చర్చగా మారింది. ఒక పార్టీ గుర్తుపై ఎన్నికై మరో పార్టీతో రాజకీయంగా కొనసాగితే ప్రజలు ఇచ్చిన మాండేట్ పరిస్థితి ఏమిటన్న ప్రశ్న కూడా ముందుకొస్తోంది. కడియం శ్రీహరి సహా మిగిలిన ఎమ్మెల్యేల కేసుల్లో ఏం తేలుతుంది? మరిన్ని స్థానాలు ఖాళీ అవుతాయా? ఉప ఎన్నికలకు దారితీస్తుందా? అన్న ప్రశ్నలకు రాబోయే న్యాయపరమైన పరిణామాలే సమాధానం చెప్పనున్నాయి.

# రాహుల్ హెచ్చరికలు నిజమని తేలాయి

**హైదరాబాద్, సెప్టెంబర్ 28 :**

దేశంలో కొన్నేళ్లుగా కుట్రపూరితంగా పౌరుల ఓటు హక్కును కాలరాస్తూ 'ఓట్ల చోరీ' జరుగుతోందని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పదేపదే చేసిన హెచ్చరికలు నేడు నిజమని తేలిపోయాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఎసఐఆర్ (ఎసఐఆర్) పేరుతో పౌరుల ఓట్లను తొలగిస్తున్న తీరుపై ఇతర కమిషనర్లే స్వయంగా అంగీకరించడం దేశ ప్రజాస్వామ్యానికి పట్టిన దురదృష్టకర పరిణామమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఏఐసీసీ పిలుపునిచ్చిన నేపథ్యంలో టీపీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బీబీఆర్‌కే భవన్‌లోని ఉన్న రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ శ్రేణులు సోమవారం భారీ నిరసన ప్రదర్శన చేపట్టాయి. ఈ కార్యక్రమంలో చేతిలో భారత రాజ్యాంగ ప్రతిని పట్టుకుని పాల్గొన్న భట్టి విక్రమార్క ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ పునరంకితమై ఉందని చాటారు. అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్‌లతో కలిసి ఆయన ఎన్నికల కమిషనర్ సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగాన్ని, పౌరుల ఓటు హక్కును కాపాడటానికి రాహుల్ గాంధీ మొదటి నుంచీ పోరాడుతున్నారని గుర్తు చేశారు. ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను నేడు స్వయంగా ఎన్నికల కమిషనర్లే ఒప్పుకోవాల్సి వచ్చిందని, ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువైన




ఓటు హక్కునే కాలరాస్తే ఇక ఈ దేశంలో ప్రజాస్వామ్యం ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని విశ్వసించే పార్టీలన్నీ విభేదాలను పక్కనపెట్టి కాంగ్రెస్‌తో చేతులు కలపాలని, రాజ్యాంగంపై నమ్మకం లేని వారు మాత్రమే ఈ ఉద్యమానికి దూరంగా ఉంటున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంపై, పౌరుల హక్కులపై కాంగ్రెస్‌కు సంపూర్ణ విశ్వాసం ఉందన్న ఆయన ప్రతి పౌరుడికీ వారి ఓటు హక్కు దక్కే వరకు పోరాటాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. సీఈవో కార్యాలయం ముందు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, ప్రభాకర్, అజారుద్దీన్, ఎంపీ చామల, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు బైఠాయించారు.

# సిరిసిల్లకు సీఎం వరాలు..

**మొదటిపేజీ తరువాయి**

చేపట్టిన కార్యక్రమాలు ఈ పర్యటనలో ప్రధానంగా నిలవనున్నాయి.

**నేతన్నలకు 'నేతన్న బజార్'..**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఊతమిచ్చేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసింది. సాంచాలపై తయారయ్యే పెట్టికోట్, పాలియెస్టర్ వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించేందుకు 'నేతన్న బజార్' ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. చేనేత, పవర్‌లూమ్ ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ కల్పించడం దీని ప్రధాన ఉద్దేశం. పెద్దూరులో నిర్మించిన ఇందిరా మహిళా శక్తి భవనాన్ని సీఎం ప్రారంభించనున్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల సమావేశాలు, జీవనోపాధి శిక్షణలు, మహిళలు తయారు చేసే ఉత్పత్తుల విక్రయాలకు ఈ భవనం కేంద్రంగా ఉపయోగపడనుంది.

**రూ.200 కోట్లతో విద్యా సముదాయాలు**

జిల్లాలో విద్యా ప్రమాణాలను పెంచే దిశగా సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో రూ.200 కోట్లతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు' నిర్మించనున్నారు. పెద్దూరులో 18 ఎకరాల విస్తీర్ణంలో ప్రతిపాదించిన విద్యా సముదాయంలో 5 నుంచి 12వ తరగతి వరకు సుమారు 2,600 మంది విద్యార్థులకు విద్య, వసతి కల్పించనున్నారు. 64 తరగతి గదులు, డార్మిటరీలు, డైనింగ్ బ్లాక్, క్రీడా మైదానాలు ఏర్పాటు చేయనున్నారు. సిరిసిల్ల, కోనరావుపేటల్లో 'తెలంగాణ పబ్లిక్ స్కూల్స్' నిర్మాణాలకు కూడా సీఎం శంకుస్థాపన చేయనున్నారు.

**రాజన్న ఆలయానికి రూ.99.40 కోట్లు**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ సమగ్ర అభివృద్ధిలో భాగంగా రూ.99.40 కోట్లతో చేపట్టనున్న 26 రకాల పనులకు సీఎం శ్రీకారం చుట్టనున్నారు. ప్రాకారాలు, గోపురాలు, మండపాలు, డ్రైనేజీ, విద్యుదీకరణ, షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణం ఇందులో ఉన్నాయి. ఆలయ అభివృద్ధి పనులతో వేములవాడ పుణ్యక్షేత్రంలో మౌలిక వసతులు మరింత మెరుగుపడనున్నాయి.

**కొత్త కార్యాలయాలు.. పోలీస్ స్టేషన్లు**

పరిపాలనా సౌలభ్యం కోసం సిరిసిల్ల, వేములవాడల్లో రెండు కొత్త ఆర్డీఓ కార్యాలయాలు, తంగళ్లపల్లి, వీర్నపల్లి, వేములవాడ రూరల్, రుద్రంగిలో నాలుగు తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేయనున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనాల నిర్మాణ పనులకు కూడా శ్రీకారం చుట్టనున్నారు. రుద్రంగిలో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో వ్యవసాయ ఉత్పత్తుల గోదాములు నిర్మించనున్నారు. వేములవాడలో మహిళా పోలీస్ స్టేషన్, వేములవాడ, సిరిసిల్ల పట్టణాల్లో రెండు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను అందుబాటులోకి తీసుకురానున్నారు.

**అభివృద్ధి పనులపై ఆసక్తి**

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఒకే రోజు భారీ స్థాయిలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనుండటంతో జిల్లా ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు మార్కెటింగ్ మద్దతు, విద్యా రంగంలో కొత్త మౌలిక వసతులు, వేములవాడ ఆలయ అభివృద్ధి, పరిపాలనా కార్యాలయాల నిర్మాణం వంటి అంశాలు పర్యటనలో కీలకంగా మారనున్నాయి. సీఎం బహిరంగ సభలో జిల్లా అభివృద్ధి, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ఎలాంటి ప్రకటనలు చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

# ఉత్తర, దక్షిణ భారత రాజకీయ శైలి వేరు

**ఢిల్లీ, సెప్టెంబర్ 28:**

తెలంగాణలో విద్యార్థి సంఘాలు చాలా తక్కువ.. లెఫ్ట్, రైట్ సంఘాలున్నాయి. ఎన్ఎస్ఐయూ ప్రభావం పెద్దగా లేదు. ఉత్తర భారతదేశంలో, దక్షిణ భారత దేశంలో రాజకీయాల శైలి వేరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో అస్సాం దినపత్రిక ప్రతిదిన్ సోమవారం నిర్వహించిన కాంక్లేవ్‌లో ఇండియాస్ నెక్స్ట్ చాప్టర్ అంశంపై ప్రసంగించారు. మా దగ్గర యూనివర్సిటీ లా కాలేజ్, ఆర్ట్స్ కాలేజీ నాయకునిగా ఏబీవీపీలో గెలిచిన వారు తర్వాత కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తారు. యూనివర్సిటీలో విద్యార్థి సంఘంలో ఉన్నా, గ్రామానికి వెళ్లిన తర్వాత ఆ కుటుంబం కాంగ్రెస్‌లోనే ఉంటుంది. తెలంగాణలో బీజేపీకి పెద్దగా ప్రాధాన్యం లేదు. స్టూడెంట్ రాజకీయాల్లో ఏబీవీపీ ప్రభావం ఉంటే రాజకీయాల్లో కాంగ్రెస్ ప్రభావం ఉంటుందన్నారు. నేను 2006లో జడ్పీటీసీ సభ్యునిగా, 2007లో ఎమ్మెల్సీగా ఇండిపెండెంట్‌గా గెలిచా. ఆ రెండు సార్లు నేను కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించా.. అక్కడ రెండు పార్టీలే ఉన్నాయి.. కాంగ్రెస్, తెలుగుదేశం. నాకు జిల్లాలో కాంగ్రెస్ నాయకులతో పెద్దగా సంబంధాలు పెద్దగా లేవు.. ప్రభుత్వంపై పోరాడాలంటే ప్రతిపక్షమే మేలని భావించా. అందుకే నేను తెలుగుదేశంలో చేరా. ఆ పార్టీ నుంచి 2009, 2014లో ఎమ్మెల్యేగా గెలిచా. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం, తెలంగాణ ప్రజలకు మేలు చేయడం కోసం, ప్రజల ఆత్మగౌరవం కోసం సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు. రాష్ట్ర విభజన తర్వాత నాయకత్వం ఆంధ్రప్రదేశ్‌లో ఉండడంతో తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో ప్రాధాన్యం తగ్గిపోయింది. మీరు మంచి నాయకుడు, మీరు నాయుడుతో కలిసి పని చేస్తే తెలంగాణలో ఇబ్బంది అని ప్రజలు చెప్పారు. దాంతో నేను కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నాను. రాహుల్ గాంధీ, దిగ్విజయ్ సింగ్, జైరాం రమేశ్ తోపాటు నా శ్రేయోభిలాషులు కాంగ్రెస్‌లో ఉన్నారు. తెలుగుదేశం కేంద్రంలో ఎన్డీఏతో ఉంది. ఏపీలో ఎన్డీఏ ఉంది. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంది. నేను రెండింటితో పోరాడాల్సి ఉంది. ఆమె ఏ లక్ష్యాలతో తెలంగాణ ఇచ్చారో వాటన్నింటిని కేసీఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కింది. అందుకే నేను 2017లో కాంగ్రెస్‌లో చేరాను. రాహుల్ గాంధీని కలిసిన తర్వాత 15 నిమిషాలు మాట్లాడాం. ఆ రోజే ఆయన నా నాయకుడు అని నిర్ణయించు



కున్నా. 2019లో ఎంపీగా గెలిచాను. రాష్ట్రంలో 2014 ఎన్నికల తర్వాత కేసీఆర్, రేవంత్ మధ్య పోటీగా మారింది. ఆయన నన్ను అనేకసార్లు జైలుకు పంపారు. నేను అసెంబ్లీకి కన్నా జైలుకే ఎక్కువసార్లు వెళ్లానని గుర్తుచేసారు. 2023లో కేసీఆర్ ను ఓడించాను. రాహుల్ గాంధీకి ఎటువంటి వ్యక్తిగత అజెండాలు లేవు. ఆయనకు దేశమే ముఖ్యం. నేను విద్యార్థి సంఘంలో ఉన్నా. నాయుడు పార్టీలో ఉన్నా దేశం, రాష్ట్రం కోసం ఏదైనా చేయాలనుకున్నానని స్పష్టం చేశారు.

**ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యే నా లక్ష్యం**

తెలంగాణలోని ప్రభుత్వ విద్యావ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసి యువతకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు 12.50% కంటే తక్కువగా ఉన్న అక్షరాస్యతను 33 ఏళ్లుగా ఉన్న సగటు ఆయుర్దాయాన్ని పెంచేందుకు పండిట్ నెహ్రూ విద్య, సాగునీరు, ఆరోగ్య రంగాలకు బలమైన పునాదులు వేశారని గుర్తుచేశారు. దేశంలో సగటున 30 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉంటే, తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి 17 మందికి ఒక టీచర్ ఉన్నారని పేర్కొన్నారు. మెరుగైన టీచర్‌స్టూడెంట్ రేషియో ఉన్నప్పటికీ సరైన నాణ్యత, ఇంగ్లీష్ మీడియం బోధన, నర్సరీ/ప్రీప్రైమరీ తరగతులు లేకపోవడం వల్ల ఏటా 50 నుంచి 60 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను వీడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో లోపాలను సవరించి తగిన మార్పులు సూచించేందుకు ప్రత్యేక విద్యా కమిషన్‌ను నియమించామన్నారు. ప్రభుత్వం ఏటా రూ. 2,500 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్‌గా చెల్లిస్తున్నప్పటికీ కొన్ని ప్రైవేటు కళాశాలల్లో తగిన సంఖ్యలో లెక్చరర్లు, విద్యార్హతల నాణ్యత కొరవడుతోందని, వీటిని క్రమబద్ధీకరిస్తామని సీఎం స్పష్టం చేశారు.

# ఓటు చోరీకి తెరపడితే బీజేపీ పాలనకూ తెరపడ్డట్టే

- **ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటాన్ని నడిపిస్తున్న రాహుల్**
- **తదుపరి ప్రధాని రాహుల్ గాంధీయే**
- **తెలంగాణలో రెండోసారీ కాంగ్రెస్ ప్రభుత్వమే**
- **సాగునీటిపై బీఆర్ఎస్‌ది అసత్య ప్రచారమే**
- **నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్**

**మిర్యాలగూడ/హైదరాబాద్, సెప్టెంబర్ 28 :**

దేశంలో ఓటు చోరీకి తెరపడిన రోజే కేంద్రంలో బీజేపీ పాలన అంతానికి నాంది పలికినట్టేనని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. భారత ఎన్నికల ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన పోరాటం ఇప్పుడు నిర్ణాయక దశకు చేరుకుందన్నారు. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కు వ్యతిరేకంగాగా టీపీసీసీ పిలుపుమేరకు మిర్యాలగూడలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ దేశ ఎన్నికల వ్యవస్థకు పెనుముప్పుగా మారిన ఓటు చోరీపై రాహుల్ గాంధీ ధైర్యంగా, దృఢ సంకల్పంతో పోరాడుతున్నారని చెప్పారు. అధికారాన్ని శాశ్వతం చేసుకోవాలనే ఉద్దేశంతో బీజేపీ ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరుస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసమున్న ప్రతి పౌరుడు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త రాహుల్ గాంధీ నాయకత్వంలో సాగుతున్న ఈ పోరాటంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఎన్ని ఎన్నికల ఎదురుదెబ్బలు తగిలినా, ఎన్ని రాజకీయ సవాళ్లు ఎదురైనా మారుమూల గ్రామాల వరకు కార్యకర్తలు పార్టీపై అచంచల విశ్వాసంతో నిలిచారని ఉత్తమ్ కొనియాడారు. వారి చెమట, కష్టం, త్యాగాల పునాదులపైనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. తెలంగాణలో ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్‌కు ప్రజలు ఎప్పుడూ బలమైన విజయాలను అందించారని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంపై దేశ ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని, ఆయన తదుపరి ప్రధానమంత్రి కావాలని దేశం కోరుకుంటోందని చెప్పారు. 'రాహుల్ గాంధీ భారత తదుపరి ప్రధానమంత్రి అవుతారు.. తెలంగాణలోనూ కాంగ్రెస్ వరుసగా రెండోసారి అధికారంలోకి రావడం ఖాయం' అని ఉత్తమ్ ధీమా వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని నియోజకవర్గాల నుంచే తాను ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికయ్యానని గుర్తు చేశారు.

**బీఆర్ఎస్‌ది దుష్ప్రచారం**

సాగునీటి విషయంలో తనపై బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, రాజకీయ దురుద్దేశంతోనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రల్లోనూ నైరుతి రుతుపవనాలు బలహీనపడి వర్షపాతం, జల లభ్యత తగ్గినట్లు వివరించారు. క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పటికీ నాగార్జునసాగర్ జలాలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత జాగ్రత్తగా వినియోగిస్తోందన్నారు. సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకోవడంతోపాటు వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా అవసరమైన నిల్వలను కాపాడుతున్నామని చెప్పారు. బీఆరఎస్ ప్రభుత్వ హయాంలో పంపిణీ చేసిన ముతక బియ్యాన్ని లబ్దిదారులు వాడుకోనందున అవి అక్రమ మార్కెట్‌కు తరలిపోయేవని ఉత్తమ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పరిస్థితిని మార్చి 3.42 కోట్ల మంది లబ్దిదారులకు ప్రతీ వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం అందిస్తూ ప్రజాపంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చినట్లు చెప్పారు. నాగార్జునసాగర్‌మిర్యాలగూడ ప్రాంతంలో కొనసాగుతున్న ఆరు ఎత్తిపోతల పథకాలను ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పనులను వేగవంతం చేసేందుకు అదనపు నిధులు కేటాయించినట్లు తెలిపారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని 2028 జూన్ నాటికి పూర్తి చేసి ఉమ్మడి నల్గొండ జిల్లాలోని లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తామని ఉత్తమ్ కుమార్ పునరుద్ఘాటించారు.

# హైదరాబాద్‌లో 'బిల్ట్రస్ట్' జీసీసీ ఏర్పాటు

**మొదటిపేజీ తరువాయి**

ఎంచుకుంటుండగా తాజాగా ఈ జాబితాలో ప్రముఖ బిజినెస్ టూ బిజినెస్ (బీ2బీ) క్యాష్ జనరేషన్ ప్లాట్‌ఫాం 'బిల్ట్రస్ట్' కూడా చేరింది. మాదాపూర్ రహేజా మైండ్ స్పేస్‌లో 40వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.450 కోట్ల పెట్టుబడి అంచనా వ్యయంతో అభివృద్ధి చేసిన 'బిల్ట్రస్ట్ టెక్నాలజీ సెంటర'ను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనతికాలంలోనే హైదరాబాద్ జీసీసీలకు హబ్‌గా మారిందన్నారు. గతేడాది 75కు పైగా కొత్త జీసీసీలు ఇక్కడ ప్రారంభమయ్యాయని, ఇది దేశంలోనే అత్యధికమని వివరించారు. ఈ ఏడాది 100 జీసీసీలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జీసీసీలను 'బ్యాక్ ఆఫీస్ ఆపరేషన్లకు మాత్రమే పరిమితం చేయకుండా గ్లోబల్ వాల్యూ సెంటర్లుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ఏఐఫస్ట్ జీసీసీని ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన 'బిల్ట్రస్ట్'కు ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ సంస్థ 2,600 మంది బీ2బీ సరఫరాదారులు, 14 మిలియన్లకు పైగా కొనుగోలుదారులకు సేవలు అందిస్తోందన్నారు. గ్లోబల్ ఆపరేషన్స్, టెక్నాలజీ, ఆరఅండ్ డీ విభాగాల అనుసంధానంలో ఈ టెక్నాలజీ సెంటర్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఇక్కడ దశలవారీగా కొత్తగా వేయిమంది హై స్కిల్డ్ వర్క్ ఫోర్స్‌కు ఉద్యోగాలు లభిస్తాయన్నారు. హైదరాబాద్‌లో టెక్ ట్యాలెంట్‌కు కొదవ లేదని, వారిని పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్రంలోని ప్రముఖ విద్యా సంస్థలు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, టాస్క్, టీ హబ్ తదితర సంస్థలతో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలని బిల్ట్రస్ట్ ప్రతినిధులను మంత్రి శ్రీధర్‌బాబు ఆహ్వానించారు. కార్యక్రమంలో బిల్ట్రస్ట్ సీఈవో గ్రాంట్ హల్లరాన్, ఇండియా జీసీసీ కంట్రీ హెడ్ ఫర్హాద్ హెచ్.బారియా తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ పరీక్షల షెడ్యూల్ విడుదల

- **సీబీటీ విధానంలో నిర్వహించనున్న టీజీపీఎస్సీ**

**హైదరాబాద్, సెప్టెంబర్ 28:**

రాష్ట్రంలోని వివిధ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి నిర్వహించే పరీక్షల షెడ్యూల్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) విడుదల చేసింది. అక్టోబర్, నవంబర్ నెలల్లో ఆయా పోస్టులకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలు (సీబీటీ) నిర్వహించనున్నట్లు ప్రకటించింది.

తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలిలో అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్II) పోస్టులకు అక్టోబర్ 24న పరీక్ష నిర్వహించనున్నారు. అదే మండలిలో అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టులకు అక్టోబర్ 26న పరీక్ష జరగనుంది.

నవంబర్‌లో ఏఈఈ, డీఈవో పరీక్షలు రోడ్లు, భవనాల శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్) పోస్టులకు నవంబర్ 6, 7 తేదీల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. పాఠశాల విద్యా శాఖ పరిధిలోని డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, గెజిటెడ్ హెడ్‌మాస్టర్ గ్రేడ్I పోస్టులకు నవంబర్ 12, 13 తేదీలను ఖరారు చేశారు.

ఈ పరీక్షలన్నీ సీబీటీ విధానంలోనే జరుగుతాయని టీజీపీఎస్సీ ప్రెస్‌నోట్‌లో స్పష్టం చేసింది. అభ్యర్థులు షెడ్యూల్‌ను గమనించి పరీక్షలకు సిద్ధం కావాలని సూచించింది.

# వైఐఐఆర్ఎస్ నిర్మాణాలను పరుగులు పెట్టించండి

- **కచ్చితమైన క్యాలెండర్‌తో పనులు పూర్తి చేయాలి**
- **గడువులోగా భవనాలు అందించాలి**
- **సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ**
- **ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 28 :**



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ (వైఐఐఆర్ఎస్) భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజాభవన్ లో వైఐఐఆర్ఎస్ భవన నిర్మాణ పురోగతిపై ఇంజనీరింగ్ విభాగం ఉన్నత స్థాయి అధికారులతో ఆయన సోమవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్న ఈ పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి ఇంజనీరింగ్ అధికారులు రాత్రింబవళ్లు శ్రమించి పనుల్లో పురోగతి చూపాలన్నారు. రాష్ట్రంలోని పేద విద్యార్థులకు కులమతాలకు అతీతంగా ఒకే ప్రాంగణంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నాణ్యమైన విద్యను, సకల సౌకర్యాలను అందించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి మైనారిటీ వర్గాల పిల్లలందరినీ ఒకేచోట చేర్చి సమీకృత పద్ధతిలో అత్యుత్తమ విద్యాబోధన అందించడం ద్వారా విద్యార్థుల్లో సామాజిక సమానత్వం పెంపొందుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఈ పాఠశాల భవనాల నిర్మాణానికి సంబంధించి జిల్లా కలెక్టర్లతో కలిసి ఇంజనీరింగ్ అధికారులు వెంటనే ప్రత్యేక 'వర్క్ క్యాలెండర్'ను రూపొందించాలని ఆదేశించారు. వారానికోసారి పనుల పురోగతిని సమీక్షించి తనకు క్రమం తప్పకుండా నివేదికలు పంపాలని స్పష్టం చేశారు. నిర్మాణ పనులను క్షేత్రస్థాయి నుంచి నిరంతరం పర్యవేక్షించేందుకు వీలుగా నిర్మాణ ప్రాంతాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వచ్చే నెల రెండో వారం నుంచి నిర్మాణంలో ఉన్న స్కూళ్లను తానే స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేస్తానని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఈ సమావేశంలో ఈఎంసీ గణపతి రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల నిర్మాణ పురోగతి వివరాలను డిప్యూటీ సీఎంకు నివేదించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 87 నియోజకవర్గాల్లో ఈ పాఠశాలలు మంజూరయ్యాయని, అందులో 70 పాఠశాలల నిర్మాణ పనులు వేగంగా ప్రారంభమయ్యాయని తెలిపారు. మరొక ఐదు పాఠశాలలకు సంబంధించి డీపీఆర్ తయారు చేస్తున్నామని, మూడింటి టెండర్లు ముగింపు దశకు వచ్చాయని, మిగిలిన నాలుగు పాఠశాలలకు సంబంధించి స్థల సమస్యలు ఉన్నాయని వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన కాలపరిమితికి అనుగుణంగా పనులన్నీ పూర్తి చేసి భవనాలను త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామని అధికారులు డిప్యూటీ సీఎంకు హామీ ఇచ్చారు.

# ఇన్ఫ్లుయెన్సర్లది కీలక పాత్ర

- **ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 28 :**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, బతుకమ్మ పండుగ విశిష్టతతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజా పాలన సమాచారాన్ని సృజనాత్మక డిజిటల్ కంటెంట్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఇన్ఫ్లుయెన్సర్లు కీలక పాత్ర పోషిస్తారని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎఫ్‌డీసీ) చైర్మన్ దిల్ రాజు పేర్కొన్నారు. బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ 2026లో భాగంగా ఇన్ఫ్లుయెన్సర్ల సమావేశం ఎఫ్‌డీసీ కార్యాలయంలో సోమవారం జరిగింది. దిల్ రాజు, ఎఫ్‌డీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.ముకుంద రెడ్డి, ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ కొండా రాజు ఆధ్వర్యంలో ఇన్ఫ్లుయెన్సర్ జీలా అనిల్ సమన్వయంతో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ లక్ష్యాలు, పోటీ విధివిధానాలు, వివిధ విభాగాలు, పాల్గొనే విధానం తదితర అంశాలను ఇన్ఫ్లుయెన్సర్లకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం యువ కళాకారులు, కంటెంట్ క్రియేటర్లు, ఫిల్మ్ మేకర్లను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఇన్ఫ్లుయెన్సర్లు విస్తృతంగా భాగస్వాములు కావాలని సూచించారు. ఇన్ఫ్లుయెన్సర్ల విభాగంలో ప్రభుత్వ పథకాలు, ప్రజా పాలనపై రీల్స్, డిజిటల్ స్టోరీ టెల్లింగ్ ద్వారా కంటెంట్ రూపొందించేందుకు అవకాశం కల్పించారు. యువ ఫిల్మ్ మేకర్లు, ఇన్ఫ్లుయెన్సర్లు, కంటెంట్ క్రియేటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో ఎఫ్‌డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్‌బాబు, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ, సినీ నటుడు రచ్చ రవి, అనిల్, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరసనలకు అడ్డాగా సచివాలయం

**మొదటిపేజీ తరువాయి**

తప్పించుకు తిరుగుతారని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ చిన్న కాంట్రాక్టర్లు, రిటైర్డ్ ఉద్యోగుల బిల్లులు నెలలతరబడి పెండింగ్‌లో పెట్టడం దారుణమని అన్నారు. పెండింగ్ బిల్లుల మంజూరు కోసం 2030% కమీషన్ డిమాండ్ చేస్తున్నారంటూ గతంలో సచివాలయంలో ఆర్థిక మంత్రి ఛాంబర్ ముందు ఆందోళనకు దిగారు అంటే కమీషన్లు ఇవ్వలేదనే కారణంతోనే వారి బిల్లులు ఆపుతున్నారా అని ఆయన ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు విడుదల చేస్తామని మే నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన హామీ నీటి మూటలేనా అన్నారు. మాటలు కోటలు దాటితే చేతలు గడప దాటవు అనడానికి ఇంతకంటే నిదర్శనమేం కావాలని వ్యాఖ్యానించారు. రిటైర్డ్ ఉద్యోగులు, కాంట్రాక్టర్ల ఆవేదన వినే సమయం కూడా ఈ ప్రభుత్వానికి లేదా అని నిలదీశారు. 30 ఏళ్లకు పైగా సేవలందించిన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు మీ ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా అని అడిగారు. వారి గోడు ఈ ప్రభుత్వానికి పట్టదా అన్నారు. 2024 మార్చి నుంచి రిటైర్ అయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు బెనిఫిట్స్ అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. సర్వీసులో ఉన్ననాడు దాచుకున్న సొమ్మును కూడా తిరిగి ఇవ్వకుండా ప్రభుత్వం వేధిస్తుండటం అమానవీయం.. అనైతికం అని అన్నారు. సమస్యలు వినడానికే సిద్ధంగా లేని ప్రభుత్వం పరిష్కారం ఎలా చూపుతుందని అడిగారు. ప్రజల సమస్యలు వినాల్సి ఉండగా తమ సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన ప్రజలను పోలీసులతో అడ్డుకునే పరిస్థితి దారుణమన్నారు. ఇదేనా కాంగ్రెస్ చెప్పిన ప్రజా పాలన అని అడిగారు. ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక ప్రజలకే అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం ఇది ప్రజా పాలనా లేక కాంగ్రెస్ మార్క్ వంచనా అని హరీష్‌రావు ప్రశ్నించారు.

# స్వచ్ఛ ఆటో వ్యవస్థను ప్రైవేట్ పరం చేయొద్దు

- **మానవ హక్కుల వేదిక డిమాండ్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 28 :**

హైదరాబాద్ నగరంలో ప్రజల ఇళ్ల నుంచి, దుకాణాలు, హోటళ్లు, ఇతర వాణిజ్య, సంస్థల నుంచి ప్రతిరోజూ చెత్తను సేకరించి, జీహెచ్ఎంసీ నిర్దేశించిన ప్రాంతాలకు తరలించే స్వచ్ఛ ఆటోలు, టిప్పర్లు, ట్రాలీల కార్మిక వ్యవస్థను ప్రైవేటు సంస్థకు అప్పగించే చర్యలను ప్రభుత్వం నిలిపివేయాలని మానవ హక్కుల వేదిక ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. రెండు దశాబ్దాలుగా హైదరాబాద్‌లో చెత్త సేకరణ, తరలింపు కోసం ఈ విధానం అమలులో ఉంది. గత ప్రభుత్వం సబ్సిడీపై దళిత, వెనుకబడిన వర్గాలకు చెందిన కార్మికులకు సుమారు 4,750 స్వచ్ఛ చెత్త తరలింపు వాహనాలను అందించింది. ఈరంగం లో ఉపాధికి అవకాశం ఉందని, నిరుద్యోగులు గత 20 సంవత్సరాల్లో సుమారు 15వేల మంది కార్మికులు స్వంతంగా ఆటోలు, ట్రాలీలు తదితర వాహనాలను సమకూర్చుకుని చెత్త సేకరణ, తరలింపు ద్వారా స్వయం ఉపాధి పొందుతున్నారు. ఈ కార్మికులు ప్రజల ఇళ్ల నుంచి, దుకాణాలు, హోటళ్లు, ఇతర సంస్థల నుంచి చెత్తను సేకరించి, అందుకోసం కొంత తీసుకుంటూ తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నారు. ఈ విధంగా వారు తమ స్వంత శ్రమ,ఆర్థిక వనరులు సమకూర్చుకొని, దాదాపు 10 వేల వాహనాలను ఖరీదు చేసి, ఒక వికేంద్రీకృత చెత్త సేకరణ, తరలింపు వ్యవస్థను ఏర్పరచుకున్నారు. ప్రస్తుతం సేకరించిన చెత్తను జీహెచ్ఎంసీ నిర్దేశించిన ప్రాంతాలకు తరలించిన అనంతరం, అక్కడి నుంచి రాంకీ ఎన్విరో ఇంజనీర్స్ సంస్థకు చెందిన వాహనాల ద్వారా జవహర్‌నగర్‌లోని ప్రధాన డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఉన్న ఈ స్వచ్ఛ ఆటో, టిప్పర్ కార్మిక స్వయం ఉపాధి వ్యవస్థను, అందులో ఆధారపడి జీవిస్తున్న వేలాది మంది కార్మికులతో సహా, ఒక ప్రైవేటు సంస్థకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చర్య అమలైతే తమ సొంత శ్రమతో ఏర్పరచుకున్న స్వయం ఉపాధి అవకాశాలను కోల్పోయే ప్రమాదం కార్మికులకు ఏర్పడుతుంది. అంతేకాక వారి జీవనోపాధి, సామాజిక భద్రతపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. తమను మున్సిపల్ శాఖ ఆధీనంలోనే కొనసాగించాలని, తమ ఉపాధికి భద్రత కల్పించడంతో పాటు పెన్షన్, ఆరోగ్య భద్రత, బీమా తదితర సామాజిక భద్రతా సౌకర్యాలతో కూడిన వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్వచ్ఛ ఆటో, టిప్పర్ కార్మికులు కొంతకాలంగా ఆందోళన చేస్తున్నారు. ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం వంటి కీలకమైన ప్రజా సేవలను నిర్వహిస్తున్న కార్మికుల జీవనోపాధిని ప్రైవేటీకరణ పేరుతో దెబ్బతీయడం చాలా అన్యాయం. ఇప్పటికే తమ స్వంత శ్రమ,స్వంత పెట్టుబడితో ఏర్పరచుకున్న ఈ కార్మికుల స్వయం ఉపాధి వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. స్వచ్ఛ ఆటో, టిప్పర్, ట్రాలీ కార్మిక వ్యవస్థను రాంకీ వంటి ప్రైవేటు సంస్థకు అప్పగించవద్దని, ఈ కార్మికులు నిర్మించుకున్న వ్యవస్థ ను, మరింత పటిష్టం చేయాలని, వారికి ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, పెన్షన్ తదితర సామాజిక భద్రతా సౌకర్యాలతో కూడిన సమగ్ర సంక్షేమ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, చెత్త సేకరణ, తరలింపు రంగంలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల జీవనోపాధికి ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించాలని మానవ హక్కుల వేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.



# భూసమస్య పరిష్కారానికి రీసర్వే ఏకైక మార్గం

**మొదటిపేజీ తరువాయి**

పరిష్కారం చూపిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా నాలుగు గోడల మధ్య ఆలోచన చేయకుండా ప్రజల కోణంలో ఆలోచన చేసి సమస్యను పరిష్కరిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి భూ పార్శిల్‌కు ప్రత్యేక గుర్తింపు, జియో కోఆర్డినేట్స్‌తో కూడిన మ్యాప్, ఎల్‌పీఎం నంబర్ అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి వివరించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లావ్యాప్తంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్, హౌసింగ్ అంశాలపై వనపర్తిలో సోమవారం సమీక్ష అనంతరం మంత్రి పొంగులేటి సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ధరణి చట్టం వలన ప్రజలకు కలిగిన అసౌర్యాలు, అవస్థలను రూపుమాపుతూ భూభారతి పోర్టల్ లో పేర్కొన్నవిధంగా భూధార్ కార్డులను అందించడమే ధ్యేయంగా ఈ ప్రజా ప్రభుత్వం సర్వే కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. భూభారతి కింద 70 రెవెన్యూ గ్రామాలను తొలి దశలో సర్వేకు ఎంపిక చేయగా, రాష్ట్రంలో నక్షాలు అందుబాటులో లేని సుమారు 413 రెవెన్యూ గ్రామాలను కూడా దశలవారీగా సర్వే చేసే కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు. భూ సర్వేను వేగవంతం చేసేందుకు అత్యాధునిక సాంకేతిక పరికరాలను ప్రభుత్వం పెద్ద ఎత్తున సమకూర్చిందని మంత్రి తెలిపారు. తొలి దశలో కొనుగోలు చేసిన రోవర్లతోపాటు రెండో దశలోనూ అదనపు రోవర్లను సమకూర్చి, జిల్లాల వారీగా అవసరానికి అనుగుణంగా అందిస్తున్నామని చెప్పారు. అలాగే వేలాది మంది సర్వేయర్లకు లైసెన్సులు మంజూరు చేసి క్షేత్రస్థాయిలో సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నామని తెలిపారు. సర్వేయర్లు ఎలాంటి రాజకీయ ప్రచారాన్ని పట్టించుకోకుండా ప్రభుత్వ కార్యక్రమంలో భాగస్వాములై రైతులకు శాశ్వత ప్రయోజనం చేకూర్చాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా సాగులో ఉన్నప్పటికీ సరైన టైటిల్ లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాల సమస్యలను కూడా గుర్తించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. సాదాబైనామాలు, భూ హద్దుల వివాదాలు, పాత రికార్డుల్లోని లోపాలు, అబాది ఆస్తుల వివరాలు వంటి గ్రామీణ ప్రాంత సమస్యలకు సమగ్ర సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం చూపవచ్చన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రికార్డులు, మ్యాపులను ఆధునీకరించడం భూ భారతి లక్ష్యమన్నారు. గ్రామాల్లో ఇళ్ల స్థలాలు, నివాస ప్రాంతాలు, అబాది ఆస్తులపై గతంలో విస్తీర్ణానికి సంబంధించిన స్పష్టమైన మ్యాపింగ్ లేకపోయిన సందర్భాలు ఉన్నాయని మంత్రి చెప్పారు. ఇకపై సర్వే ద్వారా ఆ ఆస్తి ఎన్ని గజాల్లో ఉంది, దాని హద్దులు ఎక్కడున్నాయి అనే వివరాలను మ్యాప్‌తో సహా రికార్డుల్లో పొందుపరుస్తామని తెలిపారు. భూ భారతి చట్టం అబాది, వ్యవసాయేతర భూములకు ప్రత్యేక రికార్డులు నిర్వహించడం, వాటి మూలలను జియోకోఆర్డినేట్లతో మ్యాప్ చేయడం కోసం నిబంధనలు కలిగి ఉందని వివరించారు.

భూ సమస్యల పరిష్కారంతోపాటు పేదల సొంతింటి కలను సాకారం చేయడంలోనూ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి తెలిపారు. తొలి విడతలో మంజూరైన 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లలో ఇప్పటికే రెండు లక్షలకు పైగా ఇళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్లను కూడా లక్ష్యబద్ధంగా పూర్తి చేస్తామని చెప్పారు. రెండో విడతలో నిర్మాణం ప్రారంభించే ఇళ్లలో గతంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పేదల ఇళ్లకు కూడా ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. గుడిసె లేని రాష్ట్రం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రెండో విడతలో అవకాశం రాని అర్హులైన పేదలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆర్థిక పరిస్థితులు ఎన్ని సవాళ్లు ఎదురైనా మూడో విడత, నాలుగో విడతల ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి స్పష్టం చేశారు.




# కూలీల ఆటోను ఢీకొట్టిన లారీ.. ఆరుగురు మృతి

- మంచిర్యాల జిల్లా నస్పూర్ గేటు వద్ద ఘోర ప్రమాదం
- అక్కడికక్కడే ఇద్దరు మహిళల దుర్మరణం
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో నలుగురు మృతి
- పని కోసం వెళ్తుండగా కూలీల ఆటోను ఢీకొట్టిన లారీ

**మంచిర్యాల, సెప్టెంబర్ 28:**

మంచిర్యాల జిల్లా నస్పూర్ గేటు వద్ద సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం లో మృతుల సంఖ్య ఆరుకు చేరింది. పని కోసం వెళ్తున్న మహిళా కూలీల ఆటోను లారీ బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడిక క్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన వారిలో మరో నలుగురు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మందమర్రి మండలం పొన్నారం, గుడిపల్లి గ్రామాలకు చెందిన ఏడుగురు మహిళలు మంచిర్యాలలోని ఓ షాపింగ్ మాల్‌లో పనిచే సేందుకు ఆటోలో బయలుదేరారు. నస్పూర్ గేటు వద్ద రోడ్డు దాటుతున్న సమయంలో మంచిర్యాల వైపు నుంచి జైపూర్ వైపు వెళ్తున్న లారీ ఆటోను బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు ఆటో నుజ్జునుజ్జయింది.

ఘటనా స్థలంలోనే ఇద్దరి మృతి ప్రమాదంలో చింతకుంట్ల లక్ష్మి(30), సౌందర్య(25) తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. మిగిలిన ఐదుగురిని స్థానికులు అంబులె న్స్‌లో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. వారిలో మరో నలుగురు చికిత్స పొందుతూ మృతి చెందడంతో మొత్తం మృతుల సంఖ్య ఆరుకు చేరింది. మరొకరికి చికిత్స కొనసాగుతోంది. సమాచారం అం దుకున్న నస్పూర్ ఎస్సై తహసీన్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మిగిలిన మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.

# తెలంగాణ లోకల్ రిజర్వేషన్‌పై సుప్రీం స్పష్టత

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28 :**

తెలంగాణ లోకల్ రిజర్వేషన్‌కు నాలుగేళ్ల రూల్ తప్పనిసరి అని అత్యున్నత న్యాయ స్థానం సోమవారం తేల్చిచెప్పింది. స్థానిక రిజర్వేషన్లను రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం అమలు చేయాల్సిందేనన్నది. గతంలో జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఇచ్చిన తీర్పును పునరుద్ఘాటించింది. తెలంగాణ లోకల్ రిజర్వేషన్‌కు నాలుగేళ్ల విద్యాభ్యా సం తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ అంకిత వేసిన పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఈ నిబంధన ఏకపక్షంగా ఉందన్న వాదనను జస్టిస్ పీఎస్ నరసింహ ధర్మాసనం కొట్టివే సింది. ఎంబీబీఎస్ అర్హత పరీక్షకు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో విద్యాభ్యా సం చేసిన విద్యార్థులకే స్థానిక రిజర్వేషన్ వర్తిస్తుందని స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం గతంలో విడుదల చేసిన జీవోను ధర్మాసనం మరోమారు సమర్థించింది.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఆర్ఐ

**నల్లగొండ, సెప్టెంబర్ 28 :**

జిల్లాలోని నాంపల్లి తహసీల్ కార్యాలయం పై ఏసీబీ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. లంచం తీసుకుంటుండగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) గోపరాజును, అతని అసిస్టెంట్ యాదగిరిని అరెస్టు చేశారు. మండలంలోని ఓ రైతు పౌతి కోసం ఆర్ఐని సంప్రదించగా లంచం డిమాండ్ చేశాడు. సోమవారం అతడి అసిస్టెంట్ యాదగిరి రూ.15 వేలు తీసుకుని ఆర్ఐకి అప్పగించగా అక్కడే ఉన్న ఏసీబీ అధికారు లు ఇద్దరినీ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు




# ఎల్ నినో ప్రతాపం

- మండుతున్న ఎండలు!

**హైదరాబాద్, సెప్టెంబర్ 28 :**

రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదవుతున్నాయి. ఉదయం ఎనిమిది గంటలు కాకముందే భానుడు భగ్గుమం టున్నాడు. పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు అధికంగా నమో దవుతున్నాయి. ఫలితంగా రాష్ట్ర ప్రజలు వేడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిజామాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో గరిష్ఠంగా 35 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్ర తలు నమోదయ్యాయి. ఇది సాధారణం కంటే 4 డిగ్రీలు అధికం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 34 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డు కాగా హైదరాబాద్ లో సాధారణ ఉష్ణోగ్రత 31.8 డిగ్రీలకు బదులుగా ప్రస్తుతం 34 డిగ్రీలుగా నమోదవుతున్నది. ఎల్ నినో ప్రభావం వల్లే వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకుంటున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. రానున్న రెండు రోజుల్లో ఉష్ణోగ్ర తలు మరో 2 డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని హెచ్చరి స్తున్నారు.

# సుప్రీంకోర్టుకు ముగ్గురు కొత్త న్యాయమూర్తులు

- తెలంగాణ హైకోర్టు సీజే జస్టిస్ అపరేష్‌కుమార్ సింగ్‌కు అవకాశం
- సునీతా అగర్వాల్, దేవేంద్రకుమార్ ఉపాధ్యాయ పేర్లకూ సిఫార్సు
- కేంద్రానికి ప్రతిపాదనలు పంపనున్న సుప్రీంకోర్టు కొలీజియం
- రాష్ట్రపతి ఆమోదం తర్వాత నియామక ఉత్తర్వులు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:**

సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా ముగ్గురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల పదోన్నతికి కొలీజియం సిఫార్సు చేసింది. ప్రధాన న్యా యమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో సోమవారం సమావేశమైన కొలీజియం.. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్‌కుమార్ సింగ్, గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సునీతా అగర్వాల్, ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేం ద్రకుమార్ ఉపాధ్యాయ పేర్లను కేంద్ర ప్రభుత్వా నికి సిఫార్సు చేయాలని నిర్ణయించింది.

సెప్టెంబర్ 28న జరిగిన సమావేశంలో ఈ ము గ్గురిని సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదో న్నతి కల్పించాలని నిర్ణయించినట్లు అత్యున్నత న్యాయస్థానం ప్రకటించింది. జస్టిస్ సునీతా అగర్వాల్, జస్టిస్ దేవేంద్రకుమార్ ఉపాధ్యాయల మూల హైకోర్టు అలహాబాద్ కాగా, జస్టిస్ అప రేష్‌కుమార్ సింగ్ మూల హైకోర్టు ఝార్ఖండ్. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌తో పాటు జస్టిస్ విక్ర మ్‌నాథ్, జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ పీఎస్ నరసింహ కొలీజియం లో సభ్యులుగా ఉన్నారు.

సుప్రీంకోర్టులో మంజూరైన న్యాయమూర్తుల సంఖ్య 38 కాగా ప్రస్తుతం 34 మంది ఉన్నారు. కొలీజియం సిఫార్సులకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపిన అనంతరం కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ నియామక ఉత్తర్వులు జారీ చేయనుంది. తెలంగాణ సీజేకు పదోన్నతి జస్టిస్ అపరేష్‌కుమార్ సింగ్ పట్నా, ఝార్ఖండ్ హైకోర్టుల్లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం అభ్యసించిన ఆయన 1990 నుంచి 2000 వరకు పట్నా హై కోర్టులో ప్రాక్టీస్ చేశారు. అనంతరం ఝార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా కొనసాగి 2012లో అదే హైకోర్టు న్యాయమూర్తిగా నియమితుల య్యారు. 2022 డిసెంబర్ 20 నుంచి 2023 ఫిబ్రవరి 19 వరకు ఝార్ఖండ్ హైకోర్టు తాత్కా లిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించారు. అనంతరం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తిగా పదోన్నతి పొంది 2023 ఏప్రిల్ 17న ప్రమాణ స్వీకారం చేశారు. 2025 జూలైలో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. సునీతా, ఉపాధ్యాయకు అవకాశం జస్టిస్ సునీతా అగర్వాల్ 1990లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 2011 నవంబర్‌లో అలహాబాద్ హైకోర్టు న్యాయమూ ర్తిగా పదోన్నతి పొందారు. 2023 జూలై నుంచి గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా కొనసాగుతున్నారు. జస్టిస్ దేవేంద్రకుమార్ ఉపాధ్యాయ 1991లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 2011 నవంబర్‌లో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అంతకుముందు ఉత్తరప్రదేశ్ ప్రధాన స్టాండింగ్ కౌన్సెల్‌గా పనిచేశారు. 2023 జూలై నుంచి బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన ఆయన 2025 జనవరి నుంచి ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# ఏఐతో వంద కోట్ల మంది ప్రాణాలకు ముప్పు

- నియంత్రణ లేకపోతే తీవ్ర పరిణామాలంటూ బిల్ గేట్స్ హెచ్చరిక
- స్వీయ నియంత్రణ ఒక్కటే సరిపోదని స్పష్టీకరణ
- ఏఐ భద్రతకు చట్టపరమైన నిబంధనలు తప్పనిసరి చేయాలని సూచన • దురుద్దేశంతో వినియోగిస్తే అత్యంత ప్రమాదకర ఆయుధంగా మారుతుందని ఆందోళన
- 'కిల్ స్విచ్' ఒక్కటే సమస్యకు పరిష్కారం కాదన్న గేట్స్

**వాషింగ్టన్, సెప్టెంబర్ 28:**

కృత్రిమ మేధ (ఏఐ)ను నియంత్రణ లేకుండా అభివృద్ధి చేస్తే భవిష్యత్తులో భారీ ప్రాణనష్టానికి దారితీసే ప్రమాదం ఉందని మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ హెచ్చరించారు. దు రుద్దేశం ఉన్న వ్యక్తుల చేతుల్లో అత్యాధునిక ఏఐ సాధనాలు పడితే వంద కోట్ల మంది మరణాల కు దారితీసే పరిణామాలు ఎదురుకావచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ సంస్థల స్వీయ నియంత్రణపైనే ఆధారపడకుండా ప్రభుత్వా లు చట్టపరమైన రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు.

ఆదివారం ఎన్‌బీసీ 'మీట్ ది ప్రెస్'కు ఇచ్చిన ఇం టర్వ్యూలో గేట్స్ ఏఐతో ఎదురయ్యే ప్రమాదాలపై మాట్లాడారు. స్వీయ నియంత్రణ సరిపోతుందని ఎవరూ భావించడం లేదని పేర్కొన్నారు. ఏఐకి ఎలాంటి భద్రతా ప్రమాణాలు, పర్యవేక్షణ అవ సరమనే చర్చలో రాజకీయ నాయకులతో పాటు చట్ట అమలు సంస్థలు భాగస్వాములు కావాలని సూచించారు. భద్రతా చర్యలను సంస్థల ఇష్టా నికి వదిలేయకుండా చట్టపరంగా తప్పనిసరి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

పురోగతికి అడ్డంకి కాదు ఏఐ భద్రతా నిబం ధనల అమలుతో సంస్థలపై కొంత అదనపు



వ్యయం పడుతుందని, దాన్ని సాధారణ వ్యాపార నిర్వహణ వ్యయంలో భాగంగానే చూడాలని గేట్స్ పేర్కొన్నారు. నియంత్రణలు, భద్రతా ప్ర మాణాలు ఏఐ రంగ పురోగతిని నిలువరించవ ని అభిప్రాయపడ్డారు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి కొనసాగాల్సిన అవసరం ఉందని చెప్పారు.

దురుద్దేశంతో అత్యంత ప్రమాదకరం అత్యాధు నిక ఏఐ వ్యవస్థలు తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లడమే ప్రధాన ముప్పుగా గేట్స్ పేర్కొన్నారు. దురుద్దేశంతో ఏఐ సాధనాలను ఉపయోగిం చడం అత్యంత ప్రమాదకరమైన ఆయుధంగా మారవచ్చని హెచ్చరించారు. ఏఐ మరింత శక్తివంతమైతే అత్యవసర పరిస్థితుల్లో దాన్ని ని లిపివేసేందుకు 'కిల్ స్విచ్' ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలపైనా స్పందించారు. అలాంటి వ్యవ స్థ ఒక్కటే అన్ని ప్రమాదాలకు పరిష్కారం కాద న్నారు. ప్రస్తుతం ఏఐ స్వతంత్రంగా కంప్యూటర్ వ్యవస్థలను పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకుని మానవ నియంత్రణను తప్పించుకునే స్థాయికి చేరుకోలేదని పేర్కొన్నారు.

ఏఐ ప్రమాదాలపై గేట్స్ హెచ్చరించడం ఇదే తొలిసారి కాదు. ఆగస్టులో తన 'గేట్స్ నోట్స్' బ్లాగులో సుదీర్ఘ వ్యాసం రాసిన ఆయన.. అత్యా ధునిక ఏఐ వ్యవస్థల వల్ల తలెత్తే భారీ స్థాయి ప్రమాదాలపై చర్చించారు. ఏఐ సామర్థ్యాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో వాటికి అను గుణంగా భద్రతా వ్యవస్థలు, చట్టపరమైన పర్య వేక్షణ కూడా బలోపేతం కావాలని ఆయన తాజా వ్యాఖ్యలు మరోసారి స్పష్టం చేస్తున్నాయి.

# మహిళపై క్యాబ్ డ్రైవర్ లైంగిక దాడికి యత్నం

- శంషాబాద్ పరిధిలో నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లిన డ్రైవర్
- కారులో నుంచి దిగి కేకలు వేయడంతో తప్పిన ప్రమాదం
- రూ.60 వేల నగదు ఉన్న బ్యాగ్‌తో నిందితుడు పరారీ
- బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు.. డ్రైవర్ కోసం గాలింపు

**హైదరాబాద్, సెప్టెంబర్ 28:**

క్యాబ్‌లో ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళపై డ్రైవర్ లైంగిక దాడికి యత్నించిన ఘటన శంషాబాద్ ప్రాంతంలో వెలుగుచూసింది. బాధితురాలు అప్రమత్తమై కారు నుంచి దిగి కేకలు వేయడంతో ప్రమాదం నుంచి బయట పడింది. అయితే ఆమె వద్ద ఉన్న రూ.60 వేల నగదు బ్యాగ్‌ను లాక్కున్న డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం.. గచ్చిబౌలికి చెందిన 35 ఏళ్ల మహిళ వ్యక్తిగత పనిపై ఆదివారం సాయంత్రం క్యాబ్‌లో బయ లుదేరింది. ఆమె బ్యాగ్‌లో రూ.60 వేల నగదు ఉంది. తొండుపల్లి టోల్‌ప్లాజా వద్దకు చేరుకున్న తర్వాత డ్రైవర్ నిర్ణీత మార్గాన్ని మార్చి వాహ నాన్ని కొత్వాల్‌గూడ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ మహిళపై లైంగిక దాడికి ప్రయత్నించాడు. ప్రమాదాన్ని గుర్తించిన ఆమె వెంటనే కారు నుంచి బయటకు దిగి గట్టిగా కేకలు వేసింది. దీంతో డ్రైవర్ ఆమె వద్ద ఉన్న నగదు బ్యాగ్‌ను లాక్కుని వాహనంతో పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న క్యాబ్ డ్రైవర్‌ను గుర్తించి పట్టుకునేందు కు గాలింపు చేపట్టారు.ఒంటరి ప్రయాణాల్లో అప్రమత్తత అవసరం క్యాబ్‌లలో ఒంటరిగా ప్ర యాణించే మహిళలు వాహనం నంబర్, డ్రైవర్ వివరాలను ముందుగానే కుటుంబ సభ్యులు లేదా సన్నిహితులతో పంచుకోవడం మంచిది. ప్రయాణ సమయంలో లైవ్ లొకేషన్‌ను షేర్ చేయడంతో పాటు డ్రైవర్ నిర్ణీత మార్గం నుంచి మళ్లితే వెంటనే అప్రమత్తం కావాలి. ప్రమాదం ఎదురైనప్పుడు అత్యవసర సేవల కోసం 112కు సమాచారం ఇవ్వవచ్చు.

# టీఎంసీ పేరు, గుర్తు నిర్ణయంపై ఈసీఐకు గడువు

- మూడు నెలల సమయం నిర్దేశించిన సుప్రీం కోర్టు

**న్యూదిల్లీ, సెప్టెంబర్ 28 :**

తృణమూల్ కాంగ్రెస్‌లోని రెండు వర్గాలలో ఏ వర్గానికి పార్టీ పేరు, గుర్తు(పూలుగడ్డి)ను ఉపయోగించే హక్కు ఉందో నిర్ణయించడానికి భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)కి సుప్రీంకో ర్టు సోమవారం గడువును విధించింది. ప్రధాన న్యాయమూర్తి సూర్య కాంత్, న్యాయమూర్తులు జాయ్మాల్య బాగ్చీ, వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఈ వ్యవహారానికి సంబంధించిన వాదనలు, పత్రాల సమర్పణ ప్రక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని రెండు టీఎంసీ వర్గా లను ఆదేశించింది. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత మూడు నెలల్లోగా దీనిపై తుది నిర్ణయం తీసుకోవాలని ఈసీఐని కోర్టు ఆదేశించింది. ఆరు నెలల సమయం కావాలని ఈసీఐ తరఫు న్యాయవాది కోరగా కోర్టు ఆ అభ్యర్థనను తిరస్క రించింది. మూడు నెలల సమయం సరిపోతుంది అని జస్టిస్ బాగ్చీ పేర్కొన్నారు. అది చాలా కష్టం అని న్యాయవాది పట్టుబట్టగా ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే అప్పుడు మమ్మల్ని ఆశ్రయిం చండి అని కోర్టు బదులిచ్చింది. రెండు ప్రత్యర్థి



టీఎంసీ వర్గాలలో ఏది అసలైనది అనే దానిపై తుది నిర్ణయం తీసుకునే వరకు ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ పేరు, దాని పూలుగడ్డి గుర్తును స్తంభింపజేస్తూ ఈసీఐ ఈనెల 17న జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వును సవాలు చేస్తూ టీఎంసీ నాయకురాలు మమతా బెనర్జీ దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. మేలో జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత కొద్దికాలానికే అప్పటి ప్రతిపక్ష నాయకుడు రి తబ్రత బెనర్జీ నేతృత్వంలోని పదిమంది టీఎంసీ ఎమ్మెల్యేలు మమత నాయకత్వంలోని పార్టీపై తిరుగుబాటు చేసి ఒక కొత్త టీఎంసీ వర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ తిరుగుబాటు వర్గం తమను తాము ఏఐటీసీడెమోక్రటిక్‌గా పిలుచుకుంటోం ది. మమతా బెనర్జీ నేతృత్వంలోని వర్గం ఏఐ టీసీమమత' వర్గంగా వ్యవహరిస్తున్నారు. రెండు వర్గాలు కూడా తామదే అసలైన టీఎంసీ అని వాదిస్తున్నాయి. ఈ అంశం ఈసీఐ పరిశీలనలో ఉంది. తుది నిర్ణయం వెలువడే వరకు టీఎంసీ పేరు, గుర్తును స్తంభింపజేయాలని ఈసీఐ 17న నిర్ణయించింది. రాబోయే అసెంబ్లీ ఉప ఎన్నికల కోసం ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ పేరు, గుర్తును ఉపయోగించకుండా రెండు వర్గా లను ఈసీఐ మధ్యంతర ఉత్తర్వు నిరోధిస్తున్నది. ప్రస్తుతానికి రెండు టీఎంసీ వర్గాలకు కూడా ఈసీ సవరించిన పేర్లు, గుర్తులను కేటాయించింది. మమతా బెనర్జీ నేతృత్వంలోని వర్గానికి మమతా ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ అనే పేరు, ఫుట్‌బాల్ ప్లేయర్ గుర్తును ఇచ్చారు. ప్రత్యర్థి వర్గానికి డెమోక్రటిక్ తృణమూల్ కాంగ్రెస్ అనే పేరు, ఎన్వలప్ గుర్తును కేటాయించారు. అక్టోబర్ 6న జరగనున్న నందిగ్రామ్, రేజినగర్ నియోజకవర్గాల అసెంబ్లీ ఉప ఎన్నికల దృష్ట్యా ఈ ఏర్పాటు ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈసీఐ మధ్యంతర ఉత్తర్వులను సవాలు చేస్తూ మమతా బెనర్జీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ విషయంపై గత విచారణలో ఈసీఐ తన నిర్ణ యాన్ని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని కోర్టు స్పష్టం చేసింది. ఈ విషయంలో ఈసీఐ తుది తీర్పు కోసం ఒక కాలపరిమితిని సోమవారం నిర్దేశించింది. సీనియర్ న్యాయవాదులైన కపిల్ సిబల్, కళ్యాణ్ బెనర్జీలు మమతా బెనర్జీ తరఫున వాదించారు.

# ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల ఎన్నిక..

- భవిష్యత్తు కార్యచరణకు శక్తివంతంగా మారాలి...
- నియోజకవర్గ ఇంచార్జి కాడిగాళ్ల ప్రవీణ్ కుమార్



**శంకర్ పల్లి, రాజముద్ర న్యూస్:** ఎమ్మార్పీఎస్ పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా నూతన మండల, మున్సిపాలిటీ కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ పెర్కొన్నారు. ఆదివారం రోజు శంకర్ పల్లిలో ఎమ్మార్పీఎస్ చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జి కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో నాయకులతో సమావేశం నిర్వహించి, నూతన కమిటీని ఎంపిక చేసి ప్రకటించారు. ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ప్రకటించే భవిష్యత్తు కార్యాచరణ అమలుకు శక్తివంతంగా మారాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల నూతన అధ్యక్షుడిగా లింగం సాయి కుమార్, అధికార ప్రతినిధిగా ఎన్. ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా దాసరి నాగేష్, ఉపాధ్యాక్షులుగా బుడుదుల మల్లేశం, లింగం భుపాల్, కార్యదర్శిలుగా ఎన్. శ్రీధర్, నక్క మాణిక్యం ఎన్నుకోబడ్డారు. మున్సిపల్ టౌన్ అధ్యక్షులుగా కటికే మోహన్, అధికార ప్రతినిధిగా బండ్లగూడ ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా చన్నగల్ల మహేష్, ఎంఎస్పి మండల అధ్యక్షుడుగా బోడ ప్రశాంత్ మాదిగ, అధికార ప్రతినిధిగా మహేశ్వరం రవి, ప్రధాన కార్యదర్శిలుగా తాళ్ళ రాములు, జె శేఖర్ ను ఎన్నుకున్నారు. అక్టోబర్ 7న అమరావతిలో జరిగే ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల కమిటీల జాతీయ సదస్సుకు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు పెంటనోల్ల నర్సింహా, నాయకులు లక్ష్మయ్య, నర్సింలు, శంకర్, నర్సింహా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు తీసివేయడం అంటే జీవించే హక్కును హరించడమే...

**రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్**




**చేవెళ్ల, రాజముద్ర న్యూస్:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను అడ్డం పెట్టుకొని తమకు ఓటు వేయరని భావించిన పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల ఓటును తొలగించడం ద్వారా వారికి వచ్చే సంక్షేమ పథకాలను రద్దు చేసి, వారు జీవించే హక్కును హరించడం దుర్మార్గమని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. సోమవారం నాడు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని ఇందిరా గాంధీ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ధర్నా, నిరసన ర్యాలీలో మహిళా కాంగ్రెస్ తరపున పాల్గొని కేంద్ర ఎన్నికల సంఘం తీరును ఎండగట్టారు. ఈ ర్యాలీలో పాల్గొన్న వారిని ఉద్దేశించి ఆమె ప్రసంగిస్తూ, ఓటు తొలగించడం ద్వారా పేదల కడుపు కొట్టాలని చూస్తున్న కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే గద్దె దిగకపోతే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రవెల్లి స్వర్ణ, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, వివిధ స్థాయి ప్రజా ప్రతినిధులు, వేలాదిగా కార్యకర్తలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పేదల ఓటు హక్కును పరిరక్షించడానికి తన గొంతుకను వినిపించేందుకు అవకాశం కల్పించిన పార్టీ పెద్దలకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ భూమిలో నడుస్తున్న పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ను వెంటనే సీజ్ చేయాలి..

**సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్**




**మొయినాబాద్, రాజముద్ర న్యూస్:** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ రెవెన్యూ సర్వేనెంబర్ 151లో ప్రభుత్వ భూమిలో BJP ఎమ్మెల్సీకి చెందిన పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ నిర్వహించబడుతుంది. అట్టి స్కూల్ ను వెంటనే సీజ్ చేసి, ఆ భూమి ప్రభుత్వాధినంలోకి తీసుకోవాలని సిపిఎం మొయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని సిపిఎం చేవల్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ తెలిపార ఈ సందర్భంగా సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, మొయినాబాద్ మండల కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.... మొయినాబాద్ మండల పరిధిలో అనేక ప్రభుత్వ భూములు కబ్జాకి గురవుతున్నాయని, మండల రెవెన్యూ యంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని దీనిపై వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించాలని డిమాండ్ చేశారు. మొయినాబాద్ మండల పరిధిలో ప్రభుత్వ భూములు బడా బాబుల చేతుల్లో ఉన్నాయని, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రభుత్వ భూములు కబ్జా చేశారని, వాటిని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకొని పేదలందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతం



**వైద్యాధికారి డాక్టర్ సాయికుమార్**

**ఖమ్మం రాజముద్ర న్యూస్:** రక్తానికి కులం,మతం లేదని మానవత్వమున్న స్త్రీ, పురుషులు ఎవ్వరైనా రక్తదానం చేయడానికి అర్హులేనని రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాన్ని కాపాడవచ్చని కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయి కుమార్ తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సంయుక్తంగా సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరానికి ఖమ్మం జిజిహెచ్ బ్లడ్ బ్యాంక్ సిఎఎస్, ఆర్ఎంఓ డాక్టర్ శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం సిబ్బంది అందరూ కలిసికట్టుగా ఈ శిబిరాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ తమవంతుగా కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సహకారం మరువలేనిది అన్నారు.ఈ శిబిరంలో మొత్తం 60 మంది స్వచ్ఛంద రక్తదాతలు పాల్గొని రక్తదానం చేశారని సేకరించిన ప్రతి యూనిట్ రక్తం ముగ్గురు రోగులకు ఉపయోగపడే అవకాశం ఉందని చెప్పారు.స్వచ్ఛందంగా రక్తదానం చేసిన రక్తదాతల అమూల్యమైన సహకారానికి కృతజ్ఞతలు తెలిపి, వారందరినీ సత్కరించి, రక్తదాన ధృవీకరణ పత్రాలను (సర్టిఫికెట్లు) అందజేశారు.తనతో పాటుగా పలు గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు,కేజీబీవీ ప్రత్యేకాధికారి, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయం వైద్యాధికారి సాయి కుమార్ తెలియజేశారు.

# పేదలకు సంక్షేమ పథకాలు అందజేసిన సర్పంచ్

**మంగి గోవింద నాయక్**



**రామారెడ్డి, రాజముద్ర న్యూస్:** రామారెడ్డి మండలం, కన్నాపూర్ తండా గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం రోజున ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆదేశాల మేరకు, గ్రామ సర్పంచ్ మంగి గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మంగి గోవింద్ నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక మంచి పథకాలను అమలు చేస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.“ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అండగా నిలిచి, ప్రతి ఇంటిలో సంతోషం నింపాలి గ్రామ అభివృద్ధే మనందరి లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి నాయక్, మాజీ ఉప సర్పంచ్ సర్మన్ నాయక్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి స్రవంతి, జిపిఓ స్వామి, డీలర్ లచ్చిరాం, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేడు అనాసాగరంగ్రామంలో జరిగే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**అఖిల ఆస్పటల్ కోఆర్డినేటర్ వరప్రసాద్**




**ఖమ్మం రాజముద్ర న్యూస్:** నేలకొండపల్లి మండల పరిధిలోని అనాసాగరం గ్రామంలో ఖమ్మం పట్టణంలోని ప్రముఖ కంటి వైద్యశాల.అఖిల కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్యపరీక్షలునిర్వహించనున్నట్లు హాస్పటల్ కోఆర్డినేటర్ వరప్రసాద్.సోమవారం సాయంత్రం రాజముద్ర ప్రతినిధితో మాట్లాడుతూ చెప్పారు. మంగళవారం ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాలకుస్థానికగ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.ఉచితంగా కంటిపరీక్షలునిర్వహించిఅవసరమైన వారికి కళ్ళజోళ్ళు కూడాఇవ్వడం జరుగుతుందని 50% డిస్కౌంట్ తో పాటు మెల్లకన్ను కొయ్యకండ రెటీనా ఆపరేషన్లు ఉచితంగా ఖమ్మం లోనిఅఖిలకంటిఆసుపత్రిలోచేయనున్నట్టు వరప్రసాద్ చెప్పారు.ఈ అవకాశాన్ని ప్రజలందరూసద్వినియోగంచేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

# మరకత శివాలయ దర్శనం గొప్ప అనుభూతి...

**రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ ప్రత్యేక పూజలు**



**శంకర్ పల్లి, రాజముద్ర న్యూస్:** శంకర్ పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ మహిమగల బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ స్వామివారికి అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాజ్ గోపాల్ గౌడ్ మాట్లాడుతూ...పురాతన శివాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకోవడం ఎంతో అనుభూతినిచ్చిందని తెలియజేశారు. స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు జిల్లా అధ్యక్షుడికి స్వామివారి శేషవస్త్రంతో ఘనంగా సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ హృదయ దినోత్సవం

**కూకట్ పల్లి రాందేవరావు హాస్పిటల్ లో వాకథాన్, ఉచిత గుండె వైద్య శిబిరం**




**కూకట్ పల్లి, రాజముద్ర న్యూస్:** వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ సహకారంతో కూకట్‌పల్లిలోని రాందేవరావు హాస్పిటల్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 29న ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక వాకథాన్, ఉచిత కార్డియాలజీ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఉదయం 6:00 గంటలకు ప్రారంభమయ్యే వాకథాన్‌ను ప్రముఖ రేకీ థెరపిస్ట్, రచయిత్రి లక్ష్మీ కమలాకర్ పచ్చజెండా ఊపి ప్రారంభిస్తారు. హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ పర్యవేక్షణలో జరిగే ఈ కార్యక్రమంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎస్. ప్రదీప్ రెడ్డి వాకథాన్‌కు నాయకత్వం వహించడంతో పాటు ఉచిత వైద్య శిబిరంలో రోగులకు సేవలందిస్తారు. ఈ శిబిరంలో పాల్గొనే వారికి బీపీ, బ్లడ్ షుగర్ (GRBS), ఈసీజీ, 2D ఎకో పరీక్షలతో పాటు నిపుణులైన కార్డియాలజిస్ట్ సంప్రదింపులను పూర్తిగా ఉచితంగా అందించనున్నారు. అంతేకాకుండా వైద్యుల సూచన మేరకు అవసరమయ్యే తదుపరి చికిత్సలు, వైద్య ప్రక్రియలపై 10 శాతం రాయితీ లభిస్తుందని హాస్పిటల్ సీఈఓ డాక్టర్ ఎన్. యోబు తెలియజేస్తూ, గుండె ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడానికి ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఇందిరమ్మ గృహ నిర్మాణాలను త్వరగా నిర్మించాలి



**రామారెడ్డి, రాజముద్ర న్యూస్:** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ గృహ నిర్మాణాలను త్వరగా నిర్మించాలని హౌసింగ్ ఏఈ శ్రీజ పేర్కొన్నారు. రామరెడ్డి మండలం అన్నారం గ్రామంలో సోమవారం ఇందిరమ్మ గురునిర్మానాలను ఏఈ పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గృహ నిర్మాణాలను వేగవంతం చేసి త్వరగా నిర్మాణం పనులను చేపట్టాలని ప్రభుత్వం అందజేస్తున్న డబ్బులను సద్వినియోగం చేసుకోవాలని పలు సలహాలు, సూచనలు, పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి లింగాల సాగర్ గౌడ్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిషేధంపై విద్యార్థులచే ర్యాలీ



**రామారెడ్డి, రాజముద్ర న్యూస్:** నషా ముక్తి ( గంజాయి ముక్తి ) భారత్ లో భాగంగా సోమవారం రామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో, ఆర్టీసీ బస్టాండ్ వద్ద కామారెడ్డి – భీంగల్ రోడ్డుపై పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. గంజాయి సేవించడం పెద్దలకు మంచిది కాదని, యువకులు, విద్యార్థులు సైతం చదువులో ముందుండాలని కళాశాల ప్రిన్సిపల్ బి. నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువసేనా యూత్ నూతన కార్యవర్గం ఏర్పాటు



**రామారెడ్డి, రాజముద్ర న్యూస్:** రామారెడ్డి మండల కేంద్రంలో యువసేన యూత్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రతినిధులు బోల్గని శ్రీనివాస్, బండకింది రమేష్ లు తెలిపారు. యువసేన యూత్ నూతన అధ్యక్షులుగా పూర్ణ చందర్, ఉపాధ్యక్షులుగా తూర్పు శ్రీనివాస్,కోశాధికారిగా ఒంటరినర్సారెడ్డి,కార్యదర్శిగా ఎర్ర రాజు,సహ కార్యదర్శిగా శ్యాంరావ్,మీడియా ఇంచార్జ్ గా రామాగౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

# అండర్-14 బాలికల కబడ్డీ ఎంపిక పోటీలు



**రాజముద్ర న్యూస్, తాండూర్:** పాఠశాల క్రీడా సమాఖ్య మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో సోమవారం అచలాపూర్ జెడ్పీహెచ్ఎస్లో అండర్–14 బాలికల జిల్లాస్థాయి కబడ్డీ ఎంపిక పోటీలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి సుమారు 150 మంది విద్యార్థినులు పోటీల్లో పాల్గొన్నారు. పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు ఎ.సాంబమూర్తి ఆధ్వర్యంలో పోటీలు సాగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.ఉమాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మారిశెట్టి స్రవంతి శ్రీనివాస్, మండల విద్యాధికారి దుర్గం శ్రీనివాస్, ఎస్జీఎఫ్ సెక్రటరీ ఎండీ యాఖుబ్, వార్డు సభ్యులు దాగం పాపయ్య, పోచయ్య, కొండు సాయి, విజయ్కుమార్, ఉపాధ్యాయులు, పీడీలు, పీఈటీలు, గ్రామస్తులు పాల్గొన్నారు. జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన 16 మంది విద్యార్థినులు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో కుందన, బి.హర్షిత, సిహెచ్.సాహితి, మౌనిక, బి.రమాదేవి, సుదిషా, ఎం.శాన్విక, రిషిక, ఎస్కే.సనా, ఎం.రమాదేవి, ఎం.ప్రవళిక, బిందుశ్రీ, రిత్విక, శ్రీహర్ష, అక్షిత, అద్వైత ఉన్నారు. ఎంపికైన క్రీడాకారిణులను నిర్వాహకులు అభినందించారు.

# జైనూర్ ప్రజావాణికి 11 దరఖాస్తులు

**రాజముద్ర న్యూస్, జైనూర్:** జైనూర్ ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి 11 దరఖాస్తులు అందినట్లు ఎంపీడీఓ కృష్ణవేణి తెలిపారు. వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన వినతులను స్వీకరించి పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని దరఖాస్తుల్లోని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# జైనూర్ సీహెచ్సీలో 24 గంటల్లో ఆరు ప్రసవాలు

**రాజముద్ర న్యూస్, జైనూర్:** జైనూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్సీ)లో 24 గంటల వ్యవధిలో ఆరు ప్రసవాలు విజయవంతంగా నిర్వహించినట్లు సీహెచ్సీ సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్ తెలిపారు. ఆరు ప్రసవాల్లో తల్లులు, శిశువులు సురక్షితంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైనూర్ సీహెచ్సీలో అందుబాటులో ఉన్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 24 గంటల్లో ఆరు ప్రసవాలు జరగడం, అన్నీ సురక్షితంగా పూర్తవడం సంతోషకరమైన విషయమన్నారు. గర్భిణీలకు అవసరమైన వైద్య సేవలు అందిస్తూ ప్రసవ సమయంలో వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. ప్రసవాల సమయంలో వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఇతర సిబ్బంది సమన్వయంతో పనిచేశారని చెప్పారు. తల్లులు, శిశువుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన వైద్య సేవలు అందించినట్లు వివరించారు. జైనూర్ సీహెచ్సీపై ప్రజల్లో మరింత నమ్మకం పెరిగేలా వైద్య సిబ్బంది సమిష్టిగా పనిచేస్తున్నారని తెలిపారు. గర్భిణీలు ప్రసవం కోసం చివరి సమయం వరకు వేచి ఉండకుండా ముందుగానే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని సూచించారు.

# సమిష్టి సహకారంతో ప్రాథమిక సహకార సంఘం అభివృద్ధి







**రాజముద్ర న్యూస్, గంభీరావుపేట:** రైతులు, సంఘ సభ్యుల సమిష్టి సహకారంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తామని గంభీరావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) చైర్మన్ వేశాల వెంకటి అన్నారు. సోమవారం గంభీరావుపేటలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రైతులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు సంఘం కార్యకలాపాలను విస్తరిస్తామని తెలిపారు. రైతులు ఆయిల్పామ్ సాగు వైపు దృష్టి సారించాలని తెలిపారు. ఆయిల్పామ్ సాగుపై అవసరమైన అవగాహన, సహకారాన్ని సంఘం ద్వారా అందిస్తామన్నారు. ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఏర్పాటుకు సంఘం పరిధిలోని 750 మంది సభ్యులు ఒక్కొక్కరు రూ.2వేల చొప్పున వాటా చెల్లించాల్సి ఉండగా, ఇప్పటివరకు 450 మంది చెల్లించారని తెలిపారు. మిగిలిన సభ్యులు కూడా సహకరించాలని కోరారు. వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే రైతులు అక్కడే ఆరబెట్టుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత కోసం జియోట్యాగింగ్ విధానాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. ధాన్యం తూకాలు కొనుగోలు కేంద్రాల్లోనే నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సంఘ అభివృద్ధికి రైతులు, సభ్యులు, డైరెక్టర్లు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బలరాంరెడ్డి, డైరెక్టర్లు, ప్రత్యేక అధికారి రాములు, సీఈఓ చందుపట్ల రాజిరెడ్డి, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఉద్యోగ శిక్షణ అభ్యర్థులకు అన్నదానం అభినందనీయం

- **అభ్యర్థులకు స్వయంగా వడ్డించి, వారితో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



**రాజముద్ర న్యూస్, ఆదిలాబాద్:** బీసీ, ఎస్సీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో స్థానిక బీసీ స్టడీ సర్కిల్లో కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాల కోసం ఎంపికైన 200 మంది అభ్యర్థులకు 60 రోజుల ఉచిత శిక్షణ కార్యక్రమం కొనసాగుతోంది. శిక్షణ పొందుతున్న అభ్యర్థుల సౌకర్యార్థం ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో రెండు నెలల పాటు ఉచిత అన్నప్రసాద సేవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు ఉచితంగా పోషకాహారంతో కూడిన అన్నప్రసాదాన్ని అందిస్తున్న ఇస్కాన్ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు కష్టపడి చదివి, అందుబాటులో ఉన్న శిక్షణ, వసతులను సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం కలెక్టర్ స్వయంగా అభ్యర్థులకు భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థుల శిక్షణ, పరీక్షల సన్నద్ధత, ప్రిపరేషన్ విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ టెంపుల్ ప్రతినిధి ప్రణవనంద ప్రభుజీ, బీసీ సంక్షేమ శాఖ అధికారి సోనియా, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్, శిక్షణార్థులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 4వ వార్డులో మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం

**రాజముద్ర న్యూస్, గంభీరావుపేట:** మండల కేంద్రంలోని 4వ వార్డు పరిధిలో దుబ్బాక పోచమ్మ వెనుక గల్లీలో నెలకొన్న మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. మురుగు కాలువ సౌకర్యం లేక రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను 4వ వార్డు సభ్యుడు గ్యార దేవరాజు, పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మల్లు నర్సయ్యగౌడ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి సమస్య తీవ్రతను తెలుసుకున్నారు. రోడ్డుపై నిలిచిన మురుగు నీటిని తొలగించేందుకు తక్షణ చర్యలు చేపట్టారు. తాత్కాలిక చర్యలతో సమస్య పూర్తిగా పరిష్కారం కాదని గుర్తించి, శాశ్వత పరిష్కారం కోసం డ్రైనేజీ కాలువ ఏర్పాటు, నీటి పారుదల వ్యవస్థ మెరుగుదలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యుడు గ్యార దేవరాజు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించే ప్రతి సమస్యను గుర్తించి తక్షణ పరిష్కారంతో పాటు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. వార్డులో మౌలిక వసతుల మెరుగుదలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. ప్రజాప్రతినిధులు, పంచాయతీ



అధికారులు సమస్యను పరిశీలించడంతో త్వరలోనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**రాజముద్ర న్యూస్, మంచిర్యాల:** ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. సోమవారం నస్పూర్లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్లు, విద్యుత్, పారిశుధ్యం, సంక్షేమ పథకాలు, ఉపాధి తదితర సమస్యలపై ప్రజలు దరఖాస్తులు అందజేశారు. ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. జైపూర్ మండలం కిష్టాపూర్కు చెందిన సుందిళ్ల రాజయ్య తన పట్టా భూమి నిషేధిత జాబితాలో ఉందని, దానిని సవరించాలని కోరారు. కవ్వాల్ ఫిషర్మెన్ కోఆపరేటివ్ సొసైటీ సభ్యులు అనర్హులను తొలగించి



అర్హులకు సభ్యత్వం కల్పించాలని వినతిపత్రం ఇచ్చారు. కాసిపేట మండలం కోమటిచేను గ్రామానికి చెందిన జాడి అనసూర్య జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తును మంచిర్యాల జిల్లాకు మార్చి పథకం ప్రయోజనం కల్పించాలని కోరారు. బెల్లంపల్లి అంబేద్కర్నగర్కు చెందిన ఆలేటి భాగ్యలక్ష్మి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, దండేపల్లి మండలం రెబ్బెనపల్లికి చెందిన తౌట సువర్ణ తన భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు. మేదరిపేటకు చెందిన షేక్ తాజుద్దీన్ బస్టాండ్ సమీపంలోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తీగల సమస్యను పరిష్కరించాలని కోరారు. చెన్నూర్ మండలం కొమ్మెర గ్రామానికి చెందిన నోముల సుప్రజ ఉపాధి కల్పించాలని, మంచిర్యాల జాఫర్నగర్కు చెందిన నసీం బేగం పారిశుధ్యం, మురుగు కాలువల సమస్య పరిష్కరించాలని దరఖాస్తు చేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్కు చెందిన బొడ్డుపల్లి రజిత ఇందిరమ్మ ఇంటి చివరి విడత బిల్లు మంజూరు చేయాలని కోరారు. ప్రజావాణిలో మొత్తం 49 దరఖాస్తులు అందాయని కలెక్టర్ తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ భారీ ర్యాలీ

- **కలెక్టరేట్ ఎదుట నిరసన**
- **సీఈసీ, ప్రధాని, హోంమంత్రి దిష్టిబొమ్మల దహనం**




**రాజముద్ర న్యూస్, కరీంనగర్:** ఓటర్ల జాబితాలో అక్రమాలను అరికట్టాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. నల్ల రిబ్బన్లు ధరించిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇందిరాచౌక్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టి సీఈసీ జ్ఞానేశ్ కుమార్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిష్టి బొమ్మలను దహనం చేశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జి వెలిచాల రాజేందర్రావు, హుజురాబాద్ ఇన్చార్జి ఒడితెల ప్రణవ్బాబు, ఆల్ఫోర్స్ నరేందర్రెడ్డి, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్రెడ్డి, పురుమల్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎన్నికల సంఘం వ్యవహార శైలిపై తమకు అనేక అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ను తొలగించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని, కేంద్ర ప్రభుత్వం దీనిపై బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో అవకతవకలపై ఎన్నికల కమిషన్లోనే అభ్యంతరాలు వ్యక్తమైనట్లు ఆరోపించారు. వెలిచాల రాజేందర్రావు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో మార్పులు, తొలగింపులపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోందన్నారు. ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా తొలగించిన పేర్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేతలు పురుమల్ల శ్రీనివాస్, ఆరెపల్లి మోహన్, వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పుల అంజనీ ప్రసాద్, సిరాజు హుస్సేన్, ఆకుల నర్సయ్య, ఎండి తాజ్, మడుపు మోహన్, పులి ఆంజనేయులు గౌడ్, కర్ర సత్యప్రసన్న రెడ్డి, కొరివి అరుణ్కుమార్, బానోతు శ్రావణ్నాయక్, జిల్లా, మండల, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిల్ రికార్డుల జోరు..

## ఒకే మ్యాచ్‌లో అరుదైన ఘనతలు




**తిరువనంతపురం, సెప్టెంబరు 28 :** వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డేలో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అద్భుత సెంచరీతో ఆకట్టుకున్నాడు. తిరువనంతపురంలో జరిగిన మ్యాచ్‌లో 295 పరుగుల లక్ష్యాన్ని భారత్ 41.4 ఓవర్లలోనే ఛేదించింది. గిల్ 110 పరుగులు చేయగా.. విరాట్ కోహ్లీ 139 పరుగులతో అజేయంగా నిలిచాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 151 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.

### 67 ఇన్నింగ్స్‌ల్లో 10 సెంచరీలు

వెస్టిండీస్‌పై సాధించిన శతకంతో గిల్ వన్డేల్లో 10 సెంచరీలు పూర్తి చేసుకున్నాడు. 67 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ మైలురాయిని చేరుకున్న గిల్.. భారత బ్యాటర్లలో అత్యంత వేగంగా 10 వన్డే శతకాలు చేసిన ఆటగాడిగా నిలిచాడు. శిఖర్ ధావన్ 77 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఘనత సాధించగా.. విరాట్ కోహ్లీకి తొలి 10 వన్డే సెంచరీలకు 80 ఇన్నింగ్స్‌లు పట్టాయి.

### ఆమ్లా రికార్డుతో సమంగా..

మొదటి 67 వన్డే ఇన్నింగ్స్‌ల్లో గిల్ 3,489 పరుగులు సాధించాడు. ఈ క్రమంలో దక్షిణాఫ్రికా మాజీ బ్యాటర్ హాషిమ్ ఆమ్లా 3,453 పరుగుల రికార్డును అధిగమించాడు. అంతేకాకుండా తొలి 67 ఇన్నింగ్స్‌ల్లో అత్యధికంగా 50కిపైగా స్కోర్లు సాధించిన బ్యాటర్ల జాబితాలోనూ గిల్ ఆమ్లాతో కలిసి 30 స్కోర్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచాడు.

### కెప్టెన్‌గా పరుగుల వరద

వన్డే కెప్టెన్‌గా తొలి 12 ఇన్నింగ్స్‌ల్లో గిల్ అత్యధిక పరుగులు సాధించిన భారత ఆటగాడిగా నిలిచాడనే గణాంకం కూడా అతడి బ్యాటింగ్ స్థాయిని చాటుతోంది. కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత బ్యాట్‌తోనూ జట్టుకు అండగా నిలుస్తున్న గిల్.. 2027 ప్రపంచకప్ సన్నాహకాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. గిల్ ప్రస్తుతం వన్డేల్లో భారత జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు.

### 3 వేల పరుగుల మైలురాయి

గిల్ వన్డేల్లో 3 వేల పరుగులను 61 ఇన్నింగ్స్‌ల్లో పూర్తి చేశాడు. అయితే ప్రపంచ రికార్డు విషయంలో మూల కథనంలోని సమాచారం సరిచేయాల్సి ఉంది. 3 వేల పరుగులను అత్యంత వేగంగా పూర్తి చేసిన బ్యాటర్ హాషిమ్ ఆమ్లా.. 57 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఘనత సాధించాడు. గిల్ ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాడు.

### అంతర్జాతీయ సెంచరీల్లోనూ దూకుడు

వెస్టిండీస్‌పై చేసిన శతకంతో గిల్ అంతర్జాతీయ క్రికెట్‌లో తన సెంచరీల సంఖ్యను 22కు చేర్చుకున్నాడు. 27 ఏళ్ల వయసులోనే ఈ స్థాయికి చేరుకున్న గిల్.. రాబోయే రోజుల్లో మరిన్ని రికార్డులు బద్దలు కొట్టే అవకాశం ఉంది. తొలి వన్డేలో గిల్, కోహ్లీ సెంచరీలతో భారత్ ఎనిమిది వికెట్ల తేడాతో విజయం సాధించింది.

# వర్షం దెబ్బకు పాక్‌కు సెమీస్ బెర్త్

**నాగోయా, సెప్టెంబరు 28 :** ఆసియా క్రీడల పురుషుల క్రికెట్‌లో పాకిస్థాన్ జట్టు ఒక్క బంతి కూడా పడకుండానే సెమీఫైనల్‌కు చేరుకుంది. హాంకాంగ్‌తో జరగాల్సిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌కు భారీ వర్షం అంతరాయం కలిగించడంతో పోటీని రద్దు చేశారు. దీంతో మెరుగైన ఐసీసీ టీ20 ర్యాంకింగ్ ఆధారంగా పాకిస్థాన్ నేరుగా సెమీఫైనల్ బెర్త్ దక్కించుకుంది. నిషీన్‌లోని కోరోగి స్పోర్ట్స్ పార్క్‌లో మ్యాచ్ జరగాల్సి ఉండగా.. ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో మైదానం పూర్తిగా తడిసిపోయింది. పరిస్థితులు అనుకూలించకపోవడంతో టాస్ కూడా నిర్వహించలేకపోయారు. చివరకు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. దీంతో హాంకాంగ్ టోర్నీ నుంచి నిష్క్రమించగా.. పాకిస్థాన్ ముందంజ వేసింది. మరో క్వార్టర్ ఫైనల్లో బంగ్లాదేశ్, మలేషియా జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో విజేతతో పాకిస్థాన్ సెమీఫైనల్లో తలపడనుంది. సాహిబ్జాదా ఫర్హాన్ నేతృత్వంలోని పాకిస్థాన్ జట్టు ఈ టోర్నీలో బరిలోకి దిగింది. మరో క్వార్టర్ ఫైనల్లో భారత్, అఫ్ఘనిస్థాన్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కూ వర్షం ముప్పు పొంచి ఉంది. ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ రద్దయితే.. మెరుగైన ర్యాంకింగ్ కారణంగా భారత్ సెమీఫైనల్‌కు చేరుకునే అవకాశం ఉంటుంది. టీ20 ర్యాంకింగ్స్‌లో భారత్ అగ్రస్థానంలో ఉండగా.. అఫ్ఘనిస్థాన్ పదో స్థానంలో ఉంది. గత ఆసియా క్రీడల్లోనూ వర్షం కారణంగా ఫైనల్ రద్దవడంతో మెరుగైన సీడింగ్ ఆధారంగా భారత్‌కు స్వర్ణం దక్కిన విషయం తెలిసిందే.



# రాయలసీమ జెన్ స్టార్స్ గ్రాండ్ విక్టరీ

## తొలి మహిళల ఏపీఎల్ కప్ మనదే!

### ఫైనల్లో గోదావరి ఈగిల్స్‌ను చిత్తు చేసిన రాయలసీమ..

**6 వికెట్లతో డబ్ల్యూఏపీఎల్ విజేతగా రికార్డు.. విజేతలకు మంత్రి నారా లోకేష్ ఘన అభినందనలు**

**మంగళగిరి, సెప్టెంబరు 28 :** ఆంధ్రప్రదేశ్ క్రికెట్ చరిత్రలో సరికొత్త అధ్యాయానికి తెరలేపుతూ నిర్వహించిన తొలి మహిళల ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూఏపీఎల్-2026)లో రాయలసీమ జెన్ స్టార్స్ గర్జించింది. మంగళగిరి మైదానంలో జరిగిన హోరాహోరీ ఫైనల్ సమరంలో గోదావరి గోల్డెన్ ఈగిల్స్‌ను 6 వికెట్ల తేడాతో చిత్తు చేసి, తొలి డబ్ల్యూఏపీఎల్ ఛాంపియన్‌గా రాయలసీమ జెన్ స్టార్స్ చరిత్ర సృష్టించింది. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన ఈ లీగ్, రాష్ట్ర మహిళా క్రికెటర్ల సత్తాను దేశానికి చాటిచెప్పేలా సాగింది. టైటిల్ పోరులో రాయలసీమ జెన్ స్టార్స్ ఆల్‌రౌండ్ విరుచుకుపాటైంది. ప్రత్యర్థి గోదావరి గోల్డెన్ ఈగిల్స్ విసిరిన లక్ష్యాన్ని రాయలసీమ ప్లేయర్లు సాధికారికంగా ఛేదించారు. బౌలింగ్‌లో ప్రత్యర్థిని కట్టడి చేయడమే కాకుండా, ఛేజింగ్‌లో విరుచుకుపడి 6 వికెట్లు మిగిలుండగానే ఘనవిజయాన్ని అందుకొని పసిడి ట్రోఫీని ముద్దాడారు. తొలి మహిళల ఏపీఎల్ ట్రోఫీని ముద్దాడిన రాయలసీమ జెన్ స్టార్స్ జట్టుకు, చివరివరకు గట్టి పోటీ ఇచ్చిన గోదావరి గోల్డెన్ ఈగిల్స్‌కు రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఘన అభినందనలు తెలిపారు. మన మహిళా క్రీడాకారుల ప్రతిభకు ఈ టోర్నీ నిజమైన వేదికగా నిలిచిందని కొనియాడారు. విజవంతమైన తొలి సీజన్ స్ఫూర్తితో వచ్చే ఏడాది విశాఖపట్నం, కడప వేదికలుగా టోర్నీని మరింత భారీగా నిర్వహించేందుకు ఏసీఏ సిద్ధమవుతోంది.








# ఆసియా క్రీడల్లో భారత్‌కు రెండు పతకాలు

**నాగోయా, సెప్టెంబరు 28 :** ప్రతిష్ఠాత్మక ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు తొమ్మిదో రోజూ పతకాలతో సత్తా చాటారు. షూటింగ్‌లో మహిళల 25 మీటర్ల పిస్టల్ వ్యక్తిగత విభాగంలో ఇషా సింగ్ రజత పతకం సాధించగా.. కురాష్‌లో పింకీ బల్హారా కాంస్య పతకంతో మెరిసింది. మరోవైపు డిస్కస్ త్రోలో సీమా పూనియా నాలుగో స్థానంతో పతకాన్ని చేజార్చుకుంది. మహిళల 25 మీటర్ల పిస్టల్ వ్యక్తిగత విభాగంలో ఇషా సింగ్ అద్భుత ప్రదర్శనతో రజత పతకం సాధించింది. ఆసియా క్రీడల షూటింగ్ విభాగంలో భారత పతకాల ఖాతాలో మరో పతకాన్ని చేర్చింది. పతకం కోసం జరిగిన పోరులో ఇషా చివరి వరకు గట్టిగా పోరాడింది. మహిళల 78 కిలోల కురాష్ విభాగంలో పింకీ బల్హారా కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. క్వార్టర్ ఫైనల్లో గరమ్ లిమ్‌ను ఓడించిన పింకీ.. సెమీఫైనల్లో సుమిమ్ మో చేతిలో పరాజయం పాలైంది. మోకాలి గాయంతో బాధపడుతున్నప్పటికీ పింకీ పోరాటం కొనసాగించింది. అయితే ప్రత్యర్థి మోకాలి ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడంతో పింకీకి ఎదురుదెబ్బ తగిలింది. 2018 జకర్తా ఆసియా క్రీడల్లో పింకీ 54 కిలోల విభాగంలో రజత పతకం సాధించింది. ఈసారి 78 కిలోల విభాగంలో కాంస్యంతో మరో ఆసియా క్రీడల పతకాన్ని తన ఖాతాలో వేసుకుంది. మహిళల డిస్కస్ త్రోలో భారత స్టార్ అథ్లెట్ సీమా పూనియా పతకానికి అడుగు దూరంలో నిలిచింది. ఫైనల్లో ఆమె 59.88 మీటర్ల దూరం డిస్కస్‌ను విసిరి తన అత్యుత్తమ ప్రదర్శన నమోదు చేసినప్పటికీ.. నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. దీంతో ఆసియా క్రీడల్లో మరో పతకం సాధించాలన్న సీమా పూనియా ఆశలు నెరవేరలేదు.

# ఈషా సింగ్‌కు రజతం.. పింకీకి కాంస్యం

**నాగోయా, సెప్టెంబరు 28 :** ఆసియా క్రీడలు-2026లో భారత షూటర్ ఈషా సింగ్ సత్తా చాటింది. మహిళల 25 మీటర్ల పిస్టల్ విభాగంలో రజత పతకం సాధించింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో స్వర్ణం కోసం చివరి వరకు పోరాడిన ఈషా.. టైబ్రేకర్‌లో చైనా షూటర్ జియావో చేతిలో ఓటమి పాలైంది. 21 ఏళ్ల ఈషా సింగ్ ఫైనల్లో ఏకంగా ఆరు షూటాఫ్‌లను ఎదుర్కొంది. ఇందులో నాలుగు షూటాఫ్‌లు రజత, కాంస్య పతకాల కోసం జరగగా.. మరో రెండు స్వర్ణం కోసం జరిగాయి. ప్రతి దశలో ఒత్తిడిని తట్టుకుని అద్భుతంగా రాణించిన ఈషా.. చివరి టైబ్రేకర్‌లో మాత్రం 2-3 తేడాతో ఓడిపోయింది. ఫైనల్లో ఓ దశలో నాలుగో స్థానానికి పడిపోయిన ఈషాకు పతకం కూడా దక్కే పరిస్థితి కనిపించలేదు. అయితే కీలక సమయంలో పుంజుకున్న ఆమె.. వరుసగా ఐదు షాట్లలో ఐదింటినీ లక్ష్యాన్ని తాకించి పతకాన్ని ఖాయం చేసుకుంది. చివరకు ఒక్క షాట్ తేడాతో స్వర్ణాన్ని చేజార్చుకుని రజతంతో సరిపెట్టుకుంది. కురాష్ మహిళల 78 కిలోల విభాగంలో భారత అథ్లెట్ పింకీ బల్హారాకు కాంస్య పతకం దక్కింది. సెమీఫైనల్లో దక్షిణ కొరియా అథ్లెట్ చేతిలో 0-5 తేడాతో ఓటమి పాలైన పింకీ.. కాంస్యంతో టోర్నీని ముగించింది. బాక్సింగ్‌లో ఒలింపిక్ కాంస్య పతక విజేత లవ్లీనా బోర్గోహైన్ మరో పతకాన్ని ఖాయం చేసుకుంది. మహిళల 75 కిలోల విభాగంలో క్వార్టర్ ఫైనల్లో దక్షిణ కొరియాకు చెందిన సియోంగ్ సుయోన్‌ను 5-0 తేడాతో ఓడించి సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. దీంతో ఆసియా క్రీడల్లో బాక్సింగ్‌లో వరుసగా రెండో పతకాన్ని సాధించే దిశగా ముందడుగు వేసింది.






# నైజాంలో 'ది ప్యారడైజ్' జోరు

## ఒక్కరోజే రూ.4.7 కోట్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 28 :** నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కిన 'ది ప్యారడైజ్' బాక్సాఫీస్ వద్ద జోరు కొనసాగిస్తోంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ రా అం డ్ రస్టిక్ యాక్షన్ డ్రామాకు మిశ్రమ స్పందన లభించింది. కథనం, నిడివి, కొన్ని సన్నివేశాలపై ప్రేక్షకుల నుం చి భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పటికీ.. వసూళ్లపై మాత్రం ఆ ప్రభావం పూర్తిగా కనిపించడం లేదని ట్రేడ్ వర్గాల గణాంకాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా నైజాం ప్రాంతంలో 'ది ప్యారడైజ్' చెప్పుకోదగ్గ వసూళ్లు సాధించినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఈ ప్రాంతంలో సుమారు రూ.27.5 కోట్ల షేర్ వచ్చినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. ఆదివారం ఒక్కరోజే దాదాపు రూ.4.7 కోట్ల షేర్ రాబట్టినట్లు తెలుస్తోంది. ఈ లెక్కలు జీఎస్టీ మినహాయించి ఉన్నట్లు సమాచారం. హైదరాబాద్‌తో పాటు నైజాం పరిధిలోని పలు కేంద్రాల్లో తొలి వారాంతంలో ఆక్యుపెన్సీ బలంగా నమోదైనట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా కూడా 'ది ప్యారడైజ్' మంచి ప్రారంభాన్ని నమోదు చేసింది. మూడు రోజుల్లోనే రూ.136 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించినట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఉత్తర అమెరికా మార్కెట్‌లోనూ 20 లక్షల డాలర్లకు పైగా గ్రాస్ వచ్చినట్లు సమాచారం. దీంతో తమ హీరో నాని కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా 'ది ప్యారడైజ్' నిలిచిందని చిత్రబృందం పేర్కొంటోంది. అయితే తొలి వారాంతం పూర్తవడంతో సోమవారం నుంచి సినిమాకు అసలు పరీక్ష మొదలుకానుంది. సెలవుల ప్రభావం లేకుండా సాధారణ పనిదినాల్లోనూ ప్రేక్షకులను థియేటర్లకు రప్పించగలిగితేనే వసూళ్ల జోరు కొనసాగుతుంది. ముఖ్యంగా నైజాం ప్రాంతంలో సోమవారం నుంచి కలెక్షన్లు ఏ స్థాయిలో నిలబడతాయన్నది ట్రేడ్ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# కయాదుకు చాన్సులే చాన్సులు!

## వరుస సినిమాలతో కయాదు జోరు

**హైదరాబాద్, సెప్టెంబర్ 28 :** యువ కథానాయిక కయాదు లోహర్ వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధాన్యమున్న కథలను ఎంచుకుంటూ దక్షిణాది చిత్రసీమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఏడాది ఆమె నటించిన పలు చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రావడంతో కెరీర్‌లో జోరు పెరిగింది. కయాదు నటించిన 'ఫంకీ', 'హృదయం మురళి', 'పల్లీ చట్టాంబి', 'ఇమ్ గేమ్', 'ఇమ్మోర్టల్', 'ది ప్యారడైజ్' చిత్రాలు ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ఒకే ఏడాదిలో ఆరు చిత్రాలతో సందడి చేయడం ఆమె కెరీర్‌లో ఉన్న వేగానికి నిదర్శనంగా సినీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటివరకు కయాదు నటించిన కొన్ని చిత్రాలు ఆశించిన స్థాయిలో వాణిజ్య విజయాన్ని అందుకోకపోయినా ఆమెకు వస్తున్న అవకాశాలు మాత్రం తగ్గడం లేదు. కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా కథలో ప్రాధాన్యమున్న విభిన్న పాత్రల్లో కనిపించేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. దీంతో దర్శక, నిర్మాతల దృష్టి ఆమెపై కొనసాగుతోంది. ప్రస్తుతం కయాదు తమిళ చిత్రసీమలోనూ వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నట్లు సమాచారం. స్టార్ హీరోలు శివకార్తికేయన్, సూర్య సరసన ప్రతిష్ఠాత్మక చిత్రాల్లో అవకాశాలు దక్కినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రాలు ఆమె కెరీర్‌కు కీలకంగా మారే అవకాశముందని భావిస్తున్నారు. వరుస విడుదలలతో ప్రేక్షకులకు మరింత చేరువైన కయాదు ఇప్పుడు రాబోయే భారీ చిత్రాలపై ఆశలు పెట్టుకున్నారు. ముఖ్యంగా తమిళంలో చేస్తున్న ప్రాజెక్టులు విజయవంతమైతే దక్షిణాదిలో ఆమెకు మరిన్ని అవకాశాలు దక్కవచ్చన్న చర్చ సాగుతోంది. దీంతో కయాదు తదుపరి చిత్రాలపై సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.





# చిన్న వయసులోనే వరుస ఛాన్సులు

## 20 ఏళ్లకే వరుస సినిమాలు..

**హైదరాబాద్, సెప్టెంబర్ 28 :** తెలుగు చిత్రసీమలో కొత్త కథానాయికల సందడి పెరుగుతోంది. కొందరు అందంతో ఆకట్టుకుంటే.. మరికొందరు నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంటూ తమకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటు న్నారు. ముఖ్యంగా చిన్న వయసులోనే వెండితెరపై అడుగుపెట్టి వరుస అవకాశాలను అందుకుంటున్న యువ నటీమణుల జాబితాలో అనంతిక సునీల్ కుమార్ పేరు కూడా చేరింది. 'మ్యాడ్' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన అనంతిక తొలి సినిమాతోనే తన సహజ నటన, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకుంది. పెద్దగా సినీ అనుభవం లేకపోయినా తెరపై సహజంగా కనిపిస్తూ యువ ప్రేక్షకుల్లో గుర్తింపు సంపాదించుకుంది. 'మ్యాడ్' తర్వాత అనంతికకు వరుస అవకాశాలు వచ్చాయి. తమిళంలో రజనీకాంత్ నటించిన 'లాల్ సలామ్'లోనూ కనిపించింది. ఆ తర్వాత మరిన్ని చిత్రాల్లో నటిస్తూ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తోంది. ప్రస్తుతం కొత్త ప్రాజెక్టులతో బిజీగా ఉ న్నట్లు సినీ వర్గాల సమాచారం. సుమారు 20 ఏళ్ల వయసులోనే వరుస చిత్రాలతో ముందుకు సాగుతున్న అననతిక తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకునే ప్రయత్నంలో ఉంది. సినిమాలతో పాటు సామాజిక మాధ్యమాల్లోనూ చురుగ్గా ఉంటూ తాజా ఫొటోలు, సినిమా విశేషాలను అభిమానులతో పంచుకుంటోంది. రాబోయే చిత్రాలు ఆమె కెరీర్‌కు ఎలాంటి మలుపు ఇస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

# రకుల్ ప్రీత్ సింగ్‌కు షాక్..

## 12 చోట్ల ఐటీ సోదాలు



**ముంబై, సెప్టెంబరు 28 :** బాలీవుడ్ నటి రకుల్ ప్రీత్ సింగ్, ఆమె మామ, సినీ నిర్మాత వాసు భగ్నానీ, పనోరమా స్టూడియోస్‌కు సంబంధించిన పలు ప్రదేశాల్లో ఆదాయపు పన్ను శాఖ సోదాలు నిర్వహిస్తోంది. ముంబైలో మొత్తం 12 ప్రాంతాల్లో ఈ తనిఖీలు జరుగుతున్నట్లు పలు వార్తా సంస్థలు వెల్లడించాయి. సినిమాల నిర్మాణం, ఫైనాన్సింగ్‌కు సంబంధించిన నిధుల లావాదేవీలపై అనుమానాల నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు సమాచారం. సినిమా ప్రాజెక్టులకు ఫైనాన్సింగ్ పేరుతో నిధులను విదేశాలకు తరలించినట్లు వచ్చిన ఆరోపణలపై అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ముంబై ఆదాయపు పన్ను శాఖకు చెందిన బృందాలు పలు ప్రాంతాల్లో పత్రాలు, ఆర్థిక రికార్డులు, విదేశీ లావాదేవీల వివరాలను పరిశీలిస్తున్నాయి. అయితే ఇప్పటివరకు సోదాల్లో ఎలాంటి అక్రమాలు బయటపడ్డాయనే విషయంపై అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇదిలా ఉంటే.. రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ పేరు 2025 డిసెంబరులో హైదరాబాద్‌లో నమోదైన డ్రగ్స్ కేసులో వెలుగులోకి వచ్చింది. డిసెంబరు 19న ఇద్దరు వ్యాపారులను అరెస్టు చేసిన పోలీసులు వారి వద్ద నుంచి 43.7 గ్రాముల కొకైన్, 11.5 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం చేసుకున్నారు. విచారణలో అమన్ ప్రీత్ సింగ్ సహా పలువురి పేర్లు వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల ప్రకారం.. అమన్ ప్రీత్ సింగ్ ఆ ఇద్దరు వ్యక్తుల నుంచి ఐదుసార్లు మాదకద్రవ్యాలు కొనుగోలు చేసి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే ఈ డ్రగ్స్ కేసు, ప్రస్తుతం జరుగుతున్న ఆదాయపు పన్ను శాఖ సోదాలు రెండూ వేర్వేరు వ్యవహారాలు. తాజా ఐటీ తనిఖీలకు సంబంధించి అధికారికంగా తుది ఫలితాలు వెల్లడికావాల్సి ఉంది.

Printed, Published and Owned by **RAVU RAJITHA,** Printed at **KAKATHIYA PRINTERS,** LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY. RAJAMUDRA PUBLICATIONS,** Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684,** Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com